సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 8, ఏప్రిల్ 2025 | 8 పేజీలు


# వాహ్వా...ట్రైబల్ మ్యూజియం ..!

- పిఓ రాహుల్‌కు గవర్నర్ అభినందనలు
- ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్
- గిరిజన సాంప్రదాయ స్వాగతం
- గిరిజన సంస్కృతి గొప్పది గవర్నర్ జిష్ణుదేవ వర్మ





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్‌కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు.

2లో





# పట్టాభి రాముడు

## నేత్రపర్వంగా రామయ్య పట్టాభిషేకం

- హాజరైన రాష్ట్ర గవర్నర్
- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ
- భద్రాద్రిలో మిన్నంటిన రామనామ స్మరణలు

భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)- కళ్యాణ రాముడు రారాజుగా మారారు. ‘తక్కువేమీ మనకు రాముడు ఒక్కడుండు వరకు .....’అంటూ భక్తుల శ్రీరామ నామ స్మరణలు మిన్నంటాయి. అర్చకుల వేద మంత్రోచ్ఛారణతో మిథిలా ప్రాంగణం పులకించింది. దక్షిణ అయోధ్యపురి భద్రగిరి భక్తులతో అలరారింది. శ్రీరామ పట్టాభిషేకం వేడుక నేత్రపర్వంగా సాగింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ ఈ మహోత్సవ వేడుకలకు విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన వేడుకలైన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం తదితర మహోత్సవాలకు హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకంతో వెనుదిరిగింది.

2లో






- కనెక్షన్ తీసేసిన డబ్బులు వేస్తే గోవిందా...
- పేటీఎంకు అమ్మానాన్న లేరా.
- పేటీఎంకు జవాబుదారి తనం లేదా ?
- లబోదిబో అంటున్న పేటీఎం బాధితులు

# అబ్బో పేటీఎం... మోసాల మయం

వివరాలు 2లో..

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- పేటీఎం కనెక్షన్ తీసేసినప్పటికీ డబ్బులు వేస్తే గోవిందా. కస్టమర్ కేర్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం ఉండదు. ఒకవేళ ఎత్తిన జన్మజన్మలకు జవాబు ఉండదు. జవాబుదారితనం లేని పేటియం. ఎవరన్నా మర్చిపోయి పేటియంకు డబ్బులు వేస్తే తిరిగిరాని సంస్థకు వెళ్తాయి తప్ప సదరు కస్టమర్ కు చేరవు. అమ్మానాన్న లేని పేటియం. డబ్బులు మోసపోయి లబోదిబో అంటున్న పేటీఎం బాధితులు. ఈ సమస్యకు పరిష్కారం పేటీఎం చేయరా? చేస్తే ఎవరు బాధ్యత వహించి డబ్బులు తిరిగి ఎవరు ఇస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. పేటీఎం పై కేసు నమోదు చేసి బాధితులకు డబ్బులు ఇప్పించాలని పట్టణ బాధితులు కోరుతున్నారు. పేటీఎం తీసేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ వచ్చి తూ తూ మంత్రం చేసి వెళ్ళిపోతున్నారు తప్ప పేటీఎం తీసేయడం లేదు. పేటీఎం తీసేయకుండా కట్ చేయకుండా ఎవరైనా డబ్బులు వేస్తే రెంట్ పేరుతో సదరు మొత్తం అమౌంట్ కట్ చేసి నెలల రెంటు డ్యూ చూపించి పబ్బం గడుపుతున్న పేటీఎం సంస్థ.

2వ పేజీలో...

# రోటరీ నగర్ మార్కెట్‌ను ఫిష్ మార్కెట్‌గా మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### రోటరీ నగర్ మార్కెట్‌ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్






ఖమ్మం, సూర్య బ్యూరో : రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా తీర్చిదిదేందుకు గల సాధ్యాసాధ్యాలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రోటరీ నగర్ మార్కెట్ ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున, దీనిని ఫిష్ మార్కెట్ క్రింద వినియోగించుకునేందుకు గల సాధ్య సాధ్యాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు. ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ఎటువంటి మార్పులు చేయాలి అనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

2లో



# ఏప్రిల్ 9న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

### అపోలో ఫార్మసీ లో 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం, ఏప్రిల్ -07 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 9న (బుధవారం) ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

2వ పేజీలో...

# పట్టాభి రాముడు ...!





మొదటి పేజీ తరువాయి

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని మిథిలా ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకం వేడుక భక్తులను అలరించింది. తొలుత రామాలయం భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం జరిపారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకొచ్చారు. భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటంతో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని ఊరేగింపుగా మిథిలా ప్రాంగణానికి తీసు కొచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారు ఆశీనులయ్యారు. అర్చక స్వాములు తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. స్వామివారికి పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింప చేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. ఋగ్వేదము, యజుర్వేదం, సామవేదం, ఆదరణ వేదం, విష్ణు పురాణం, భగవత్ శాస్త్రం తదితర పారాయణములు గావించారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ చేశారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ గావించారు. 11 శ్లోకాలను పట్టించి స్వామివారికి హారతి ఇచ్చారు. అర్చక స్వాములు భక్తులచే పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులపై అర్చక స్వాములు పుణ్య నదీ జలాలను చల్లారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మహోత్సవాన్ని ఆద్యాంతం తిలకించారు. తొలుత రామాల యంలో గవర్నర్ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య వేడుకలైన శ్రీ సీతారాముల వారి కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకానికి దేశ నలుమూలల నుంచి హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ వేడుకల విజయవంతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి కీలక భూమిక పోషించారు.

# వాహ్వా...ట్రైబల్ మ్యూజియం ..!




మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో రాహుల్‌ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని గవర్నర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గిరిజనులను ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ ఈ సందర్భంగా పిఓ కు తెలిపారు. ఇంకా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ ఫోటో దిగి అక్కడున్న వారిని ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బో పేటీఎం.. మోసాల మయం

మొదటి పేజీ తరువాయి

కస్టమర్ల బాధను పట్టించుకోని పేటీఎం సంస్థ. ఇల్లందు పట్టణంలోని విమలా క్రరీ పాయింట్ అనే షాపులో అడ్వాన్స్ కట్టి పేటియం ఏర్పాటు చేయడమైనది. కొద్దికాలం తర్వాత అనివార్య కారణాలవల్ల క్రరీ పాయింట్ బంద్ చేయడం మూలంగా పేటియం అవసరం లేని పరిస్థితి ఏర్పడడంతో పేటీఎం తీసేయమని పేటీఎం పెట్టిన వ్యక్తికి తెలియజేయడం జరిగింది. పేటీఎం పెట్టిన అతను వచ్చి క్లియర్ చేసి వెళ్ళిపోయాడు. డిస్కనెక్ట్ చేశాడు కదా అని సదరు కస్టమర్లు అనుకున్నారు. ఆరు ఏడు నెలల తర్వాత ఒకతను తెలియక పేటీఎం ఎకౌంట్లో డబ్బులు వేశాడు.ఏడు నెలల డబ్బులు కట్టయ్యాయి. ఈ విషయం పేటీఎం పెట్టిన అతనికి కబురు చేస్తే వచ్చి చూసి వెళ్ళిపోయాడు. తీసేస్తాం అలా ఎలా జరిగిందో అన్నాడు వచ్చి చూసి డిస్కనెక్ట్ చేసాం అయిపోయిందని వెళ్ళిపోయాడు. సంవత్సరంన్నర తర్వాత ఒకరు మూడు వేలు ఇవ్వాల్సిన పరిస్థితిలో సదరు కస్టమర్ తెలియక రూ 3000 లు పేటియం ఎకౌంటుకు కొట్టారు. మా ఎకౌంట్లోకి రాలేదని సదరు వ్యక్తి తెలియజేశారు.వేసామని అతను చెప్పాడు. ఏం జరిగిందని తీరా చూస్తే, 16 నెలల రెంట్ చూపించి పేటీఎం సంస్థ రూ 2025లు కట్ చేశారని సమాచారం. లబొ దిబొమని కస్టమర్ ఈ విషయమై పేటియం పెట్టిన వారికి పైన కస్టమర్ కేర్ కి ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ జవాబు దారితనం లేదు. అంతేకాకుండా మళ్ళీ వ్యాపారి సెల్లులో పేటీఎం నెంబర్ యాడ్ఐ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు . పేటీఎం బంద్ చేసినప్పటికీ, ఈ విషయాన్ని సదరు వ్యక్తికి తెలియజేసినప్పటికీ సదరు సంస్థ వారి బాధ్యులు పట్టించుకోకుండా రెంట్ల పేరు మీద కొన్ని వందల వేల కోట్ల రూపాయలను దేశం మొత్తం మీద పేటియం సంస్థ పోగు చేసుకుంటుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి . ఇదేవిధంగా జరుగుతుందని పలువురు పలు ప్రాంతాల నుండి ఆరోపణలు చేశారు. ఈ విధంగా దేశం మొత్తంలో కొన్ని కోట్ల రూపాయలను పేటీఎం సంస్థ డబ్బు పోగు చేసుకుంటుందనేది బాధితులు పేర్కొంటున్నారు. పేటీఎం విషయమై బాధితులకు ఇబ్బంది కలకుండా నష్టపోకుండా ప్రభుత్వం పట్టించుకోని చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. పేటీఎం నెంబర్ కట్ కాకపోవడం వల్ల కస్టమర్లు బ్యాంకులో డబ్బులు ఉంచడం లేదు. పేటీఎం ద్వారా ఎప్పుడు ఎలా కట్ అవుతాయోనని కస్టమర్లు భయపడుతున్నారు.. ఎలా ఈ సమస్య పరిష్కారం అవుతుందో తెలియడం లేదని బాధితులు తలలు పట్టుకుంటున్నారు. పోలీసులు ఈ విషయమై పట్టించుకోని బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# రోటరీ నగర్ మార్కెట్‌ను ఫిష్ మార్కెట్‌గా మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మొదటి పేజీ తరువాయి

అనంతరం కలెక్టర్ శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్న ఆధునీకరణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, డయాస్ ఏర్పాటు, వెనక వైపు లైటింగ్ తగ్గకుండా చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం, సీటింగ్ అరేంజ్మెంట్స్ వంటి అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ సందర్భంగా జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, పంచాయతీరాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఏప్రిల్ 9న జాబ్ మేళా నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఖమ్మంలో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్, ట్రైనీ ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు 18–35 సంవత్సరాల వయస్సు గల డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పి.సి.ఐ.) అర్హత గలవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులకు పదవ తరగతి అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 11 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం దాదాపు 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన స్టీల్ ఎలక్ట్రికల్ షాప్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు తోటకూరి జయంత్ కుమార్ నూతన స్టీల్, ఎలక్ట్రికల్ షాపును సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడి ఉండకుండా చిన్న వ్యాపారాల నుంచి పెద్ద వ్యాపారాలు వరకు ప్రారంభించి వ్యాపారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. యువకులకు ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని, యువత స్వయం ఉపాధి ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధికై రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్డి నాయక్, ఇది గణేష్, పోషాలు, బండ్ల రజిని, బండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పశువుల వేలం పాటను నిలుపుదల చేయాలి

## పాట దారుడు గందం రవి విజ్ఞప్తి



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** చర్ల మేజర్ గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో పశువుల సంత కొరకు మార్చి 26వ తారీఖున నిర్వహించిన వేలం పాటలను నిలుపుదల చేయాలని గత ఏడాది వేలం దక్కించుకున్న పాటదారుడు గంధం రవి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేసారు. గత ఏడాది 2024 – 25 అర్ధిక సంవత్సరానికి గాను తాను రూ. 24లక్షల 80వేలకు పశువుల వేలం పాటను దక్కించుకున్నానని, పశు వుల సంత నిర్వహణలో అనేక అవాంతరాల కారణంగా తాను తీవ్రంగా నష్టపోయానని తెలిపారు. పశువుల సంత యావత్తూ ఛత్తీస్‌ఘడ్ నుండి వచ్చే పశువులపైనే ఆదారపడి ఉంటుందని గత సంవత్సరం నుండి అక్కడి పరిస్దితుల దృష్ట్యా సంతకు పశువులు సరిగా రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయి గ్రామ పంచాయతీకి రూ. 8 లక్షలు బకాయిపడినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నూతన ఆర్థిక సంవత్సరంలో నిర్వహించే వేలం పాటలను నిలుపుదల చేసి పాత పాటనే మరో ఆరు నెలలు పొడిగించాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అదికారి, ఎంపిడివో, చర్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. అయినా పంచాయతీ అదికారులు పట్టించుకోకుండా వేలం పాటలకు నోటిఫికేషన్ జారీ చేయడంతో తాను హైకోర్టును ఆశ్రయించినట్లు వెల్లడించారు. కోర్టు తాత్కాలిక ఉత్తర్వుల ప్రకారం వేలం పాటను ఎవరికి ఖరారు చేయవద్దని, కోర్టు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వేలం నిలిపివేయాలని అదికారులను కోరారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 8, ఏప్రిల్ 2025

# రామాలయంలో అన్నదానం

**హాజరైన సింగరేణి జిఎం వి.కృష్ణయ్య.**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అంగరంగ వైభవంగా ఆదివారం జరిగిన శ్రీసీతారామ కళ్యాణం అనంతరం సోమవారం పట్టణంలోని 23,24 వార్డులో గల రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే సారయ్య హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య దంపతులు, డివైజియం పర్సనల్ మోహన్ రావు దంపతులు, సెక్యూరిటీ ఇంచార్జ్ అంజిరెడ్డి రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దాసరి రాజారామ్, గిర్నాల ఐలోని, మాజీ కౌన్సిలర్లు కుమ్మరి రవీందర్, అంకపాక నవీన్, కలవల రాజారామ్, రామకృష్ణ, లలిత్ పాసి, కీర్తి రవి, మాటేటి మధు,కుమార్, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవో పేతంగా శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు

**హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు అత్యంత వైభవో పేతంగా జరగడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులకు ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు కేటాయించిన విధులను సమన్వయంతో పూర్తి చేసి భక్తుల మన్ననలు పొందారని ఆయన తెలిపారు. ఉత్సవాలు దిగ్విజయంగా జరుగుటలో భక్తులు ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించారని అన్నారు. మహోత్సవ వేడుకల సమాచారం ఎప్పటి కపుడు భక్తులకు అందించిన పాత్రికేయులను కలెక్టర్ అభినందించారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన నడక




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, వైద్య విద్యార్థులతో ఆరోగ్య అవగాహన నడకను నిర్వహించారు. 1950 నుండి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు–డబ్ల్యు హెచ్ ఓ వ్యవస్థాపక దినోత్సవం –ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఆందోళన కలిగించే ఒక నిర్దిష్ట ఆరోగ్య అంశంపై దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ సంవత్సరం 2025 థీమ్– ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనక భవిష్యత్తులు. నివారించదగిన ప్రసూతి, నవజాత శిశువు మరణాలను అంతం చేయడానికి ప్రయత్నాలను వేగవంతం చేయడం, మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రతి స్త్రీ, శిశువు మనుగడ సాగించడానికి, అభివృద్ధి చెందడానికి సహాయం చేయడం. మూడవ, మొదటి సంవత్సరం చదువుతున్న దాదాపు 200 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు అవగాహన పెంచడానికి నినాదాలు, ప్లకార్డులతో నడకలో పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజా కుమార్, డాక్టర్ వనిత యెల్లి, హెచ్ ఓడి, కమ్యూనిటీ మెడిసిన్, డాక్టర్ హృదయ్ చందు, ఎస్ ఆర్ , కమ్యూనిటీ మెడిసిన్, డాక్టర్ రత్నమణి, హెచ్ఓడి బయోకెమిస్ట్రీ, డాక్టర్ ప్రసన్న, హెచ్ ఓ డి , అనాటమీ, సుధాకర్, ట్యూటర్, బయోకెమిస్ట్రీ, డాక్టర్ గోపాల్, డాక్టర్ స్మృతి, డాక్టర్ శ్రీవాస్తవ్, ఎం ఎస్ డబ్ల్యు భద్రమ్మ, హెచ్ ఈ ఆమని, లక్ష్మీ భాయి, సహాయక సిబ్బంది సుమలత, శ్రవణ్, సాయి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో సోమవారం జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు.కక్షిదారుల యొక్క దాహార్తి తీర్చడం కోసం ఇల్లందు బార్అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ దూర ప్రాంతం నుంచి కోర్టు వచ్చే కక్షిదారులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ముఖ్యంగా వయోవృద్ధులు, పిల్లలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా త్వరితగతిన చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ముమ్ముందు ఎండ తీవ్రత ఎక్కువ పెరిగే అవకాశాలు ఉన్నందున కక్షి దారులు మంచినీటి కోసం ఈ చలివేంద్ర సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాంపల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సంయుక్త కార్యదర్శి సిహెచ్ నవీన్, సీనియర్ న్యాయవాదులు, పెద్దూరి వెంకట నరసయ్య, దంతాల ఆనంద్, కొండ నారాయణ, కలవల సుధాకర్, టి. మహేశ్వరరావు, పి.జయ ప్రకాష్, బి.రవికుమార్, పి.ధనంజయరావు, కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ కార్మికులకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పరిధిలోని కేటీపీఎస్ ఆరవ దశ నిర్మాణ కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ యువజన విద్యార్థి విభాగం నాయకులు సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిర్మాణ కార్మికులను వెంటనే వారి కష్టానికి తగ్గ గుర్తింపు ఇవ్వాలని, ఐడి కార్డులు ఉన్నప్పటికీ వారిని గుర్తించకపోవడం సరైన పద్ధతి కాదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీపీఎస్ లో పనిచేసిన వారిని ఆర్టిజన్గా ప్రభుత్వం గుర్తించిందని అంతేకాకుండా బీఆర్ఎస్ హయాంలోనే కేటీపీఎస్ ఉద్యోగస్తులకు పలుమార్లు జీతాలు పెరిగాయని విద్యుత్ రంగం అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.ఏదేమైనా నిర్మాణ కార్మికులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని అన్ని వర్గాలకు మంచి రోజులు ఉంటాయన్నారు. ఈ కార్య క్రమంలో యువజన విభాగం జిల్లా నాయకులు బేతంచెట్టి విజయ్, మారుముల కిరణ్, సంగ్లోత్ రంజిత్, బేతంచెట్టి విజయ్, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి కంచర్ల రామారావు, జిల్లా నాయకులు సాయి, పండు, పట్టా దీపక్, శోభన్, పొట్ట రవి, అలీ, మెహతాబ్, సోను, ఉదయ్, వినోద్, అఖిల్, సిద్దు, అఖిల్,శివ,సాయి, జెట్టి శ్రీకాంత్, పులయ, విఘ్నేష్, మనీష్, అరుణ్, అజిత, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యాన్ని పాటిస్తూ సోదర భావంతో మెలగాలి– అహ్మద్





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మత సామరస్యానికి మన దేశం ప్రతీకగా నిలుస్తోందని, ఒకరి మతాన్ని మరొకరు గౌరవిస్తూ పండుగలను కలిసికట్టుగా, సుహృద్భావంతో జరుపుకోవడం భారతీయ సంస్కృతిలో భాగమని నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకఅధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ అన్నారు.సోమవారం ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామ మహా పట్టాభిషేకం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ "శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. నేటి యువత కుల, మతాలకు అతీతంగా మతసామరస్యాన్ని పాటిస్తూ, సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని, పండుగలను కలిసికట్టుగా జరుపుకుంటూ, మతసామరస్యాన్ని చాటుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుందామని, ఈర్ష్యాద్వేషాలను వదిలిపెట్టి, ఐకమత్యంగా ముందుకు సాగుదాం" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, ఓం ప్రకాష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువులోనూ రాణించాలి





**పాఠశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జారె**

**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువులోనూ మంచిగా రాణించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం అశ్వారావుపేట మండల పరిధిలోని నారంవారిగూడెం ఎంపీయుపిఎస్ పాఠశాలలో నిర్వహించిన మొదటి యాన్యువల్ డే సెలబ్రేషన్స్కి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రామ్ లు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందించారు. అలాగే పాఠశాలలో విద్య పరంగా ఉత్తమ ప్రతిభ కనబరుచుతున్న విద్యార్థులను అలాగే నూటికి నూరు శాతం హాజరు కలిగిన విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్య యొక్క ప్రాముఖ్యతపై ఎమ్మెల్యే జారె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ ప్రసాద్రావు, కాంప్లెక్స్ హెచ్ఎంలు షాహినా బేగం, వీరేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోయగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన ఎమ్మెల్యే



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** నేడు టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన లబ్ధిదారుల గృహాలకు శంకుస్థాపన ఉదయం 11 గంటలకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య చేస్తారని టేకులపల్లి మండల కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ పాల్గొంటారని తెలిపారు. అనంతరము మండలంలోని లచ్చ గూడెం గ్రామంలో సన్న బియ్యం భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టేకులపల్లి మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సూర్య
www.suryaa.com

మంగళవారం 8, ఏప్రిల్ 2025

# సింగరేణి పాఠశాలలో ఉచిత కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు

**సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సిఎండీ ఎన్ బలరాం, డైరెక్టర్ పా కే వెంకటేశ్వర్లు ఆదేశంతో సింగరేణి పాఠశాలలో ఉచిత 'టిఎస్ పాలీసెట్ బోధన తరగతులు, ఎస్ఎస్సి తర్వాత పాలిటెక్నిక్ లో వివిధ విభాగాలలో 3 సంవత్సరాల డిప్లమా కోర్సులు చేయడం ఒక మంచి అవకాశమని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేరొన్నారు.పాలిటెక్నిక్ డిప్లమా ఇంజనీరింగ్ ఫార్మాస్యూటికల్, అగ్రికల్చరల్ విభాగాలలో చేయవచ్చునన్నారు. పాలిటెక్నిక్ తర్వాత లాటరల్ ఎంట్రీ పద్ధతి ద్వారా ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగం, సొంతగా పరిశ్రమ, వాణిజ్యం సంస్థను ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ మరి కొంతమందికి ఉపాధి కల్పించవచ్చున్నారు.పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం పొందుటకు టిఎస్ పాలీసెట్ ప్రవేశ పరీక్ష వ్రాయవలసి ఉంటుందని, దీన్ని తెలంగాణ ఎస్బిటెట్ వారు నిర్వహిస్తారని, దీనికి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి పాఠశాలల్లో 'టిఎస్ పాలీసెట్ 'కోసం ఈనెల 10 నుండి మే 10 వరకు ఉచిత బోధన తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి పాఠశాలలో ఎస్ఎస్సి 2025 లో పూర్తి చేసిన విద్యార్థులు ఇతర పాఠశాలల్లో చదువుతున్న సింగరేణి ఉద్యోగులు పిల్లలు ఈ ఉచిత బోధన సదుపాయాన్ని పొందవచ్చున్నారు. సంఖ్యను బట్టి స్థానిక బడుగు బలహీన వర్గాల, నిరుపేద ఎస్ఎస్సి విద్యార్థులకు కూడా ఈ బోధన తరగతుల్లో ప్రవేశం ఇవ్వబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని కోరారు.

# కొత్త కరెంటు పోల్ వేయించిన మాజీ వార్డు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో శివాలయం లైన్ స్కూల్ లైన్, మసీదు లైన్ లో మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ కొత్తగా తొమ్మిది కరెంట్ పోల్లను సోమవారం దగ్గరుండి వేయించారు. మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత కొంతకాలంగా కరెంటు పోల్స్ లేక, పాతవి కారణంగా ప్రజల సౌకర్యార్థం దృష్ట్యా అధికారం ఉన్నా లేకపోయినా తన సొంత వార్డుగా ఎప్పటికప్పుడు ప్రజల మన్ననలు పొందుతూ వార్డు ప్రజలకు ఇటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వార్డు ప్రజల సహకారంతో వార్డులో కరెంట్ పోల్స్ వేయించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, సురేష్, రామాచారి, లైన్మెన్ గణేష్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హెలిప్యాడ్‌లో రాష్ట్ర గవర్నర్‌కు ఘనస్వాగతం



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం శ్రీరాముని మహా పట్టాభిషేకానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌కు సారపాకలోని ఐటిసి పిఎస్ పిడి కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ఘన స్వాగతం లభించింది. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా సారపాక కు వచ్చిన గవర్నర్ కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గవర్నర్ ను శాలువాలతో సన్మానించి పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. అదేవిధంగా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సారపాక లోని ఐటిసి గెస్ట్ హౌస్ లో పోలీసుల గౌరవ వందనాన్ని గవర్నర్ జిష్ణ దేవ్ స్వీకరించారు. అనంతరం ఐటీసీ గెస్ట్ హౌస్ నుంచి రోడ్ మార్గం ద్వారా భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవ స్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పట్టాభి షేకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో బూర్గంపాడు మండలంలోని సారపాక ప్రాంతంలో పోలీసులు భారీ బందోబస్తు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# తాళ్ళపాయ శిలాఫలకం ధ్వంసంపై ఖండన



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** ములకలపల్లి మండలం తాళ్లపాయ మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 2023 అక్టోబర్‌లో నాటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆవిష్కరించిన శిలఫలకాన్ని దండగులు ధ్వంసం చేయడాన్ని అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈక్రమంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అధికారం అనేది ఎవరికి శాశ్వతం కాదని శిలాఫలకాని ధ్వంసం చేశారు గాని ఆనాటి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని తెలిపారు. మరల ఎలాంటివి భవిష్యత్తులో జరిగితే భారీగాతగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి ప్రకాష్‌రావు, మోహన్ రెడ్డి. టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ. శ్రీరామ్‌మూర్తి. రమేష్. అమీర్ యువజన విభాగం అధ్యక్షుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోండి

**మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని మండల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక అన్నారు.నిరుద్యోగ యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ పథకం ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు.నిరుద్యోగ యువత స్వశక్తి కి ప్రభుత్వ సహకారం తోడై వారు వివిధ వ్యాపార రంగాల్లో స్థిర పడేందుకు అవకాశం ఉంటుందన్నారు.యువత రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కు దరఖాస్తులను అందజేయాలని కోరారు.తద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకానికి అర్హులుగా గుర్తింపబడేందుకు అవకాశం ఉంటుందని,మండల నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో నిలవాలని గూగులోత్ ప్రియాంక ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పథకాలు,రాజీవ్ యువ వికాసం పథకంపై కళాజాత

**తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటల ప్రదర్శన**

**కళాజాత కు ప్రజల నుంచి విశేష స్పందన**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు గ్రామ అంబేద్కర్ (ఎస్సి)కాలనీ సెంటర్ లో సోమవారం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం రాజీవ్ యువ వికాసం పథకంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు.కళాకారులు తమ పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. వేసవి ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తమ పాటల ద్వారా వినిపించారు.వడదెబ్బ తగిలిన వ్యక్తులకు చేయవలసిన సపర్యలను ప్రజలకు వివరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇతర ప్రభుత్వ పథకాలపై రూపొందించిన పాటలను కళాకారులు పాడి వినిపించారు.పరిసరాల పరిశుభ్రత,తడి చెత్త,పొడి చెత్త,ప్లాస్టిక్ నియంత్రణ పైన కళాకారులు తమ పాటలతో ప్రజలకు చైతన్యం కలిగించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు చేపట్టిన కళాజాతకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు బాలు కాంపల్లి, నందు, ముసా,నరేందర్,కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# పెనాల్టీ విధానంలో మార్పులు చేసిన సింగరేణి యాజమాన్యం

**హర్షం వ్యక్త చేసిన ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** కాంట్రాక్టర్లకు పెనాల్టీ విధించే విధానంలో సింగరేణి యాజమాన్యం మార్పులు తీసుకు వచ్చినందుకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ హర్ష వ్యక్తం చేశారు. ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో స్థానిక 24ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో సోమవారం ఫిట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో యూనిట్ రేట్ సిస్టం క్రింద సివిల్ విభాగం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిలో కార్మికుల హాజరు శాతం తక్కువ అయినప్పుడు కాంట్రాక్టర్లకు పెనాల్టీ విధించే విధానంలో సింగరేణి యాజమాన్యం మార్పులు తీసుకు వచ్చిందని,దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపసమనం కలుగుతుందని,సింగరేణి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎఐటియుసి ప్రతి నిధి బృందం కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణిలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో పాత పద్ధతులే కొనసాగుతున్నాయని వాటిల్లో మారుతున్న పరిస్థితులకనుగుణంగా కొన్ని మార్పులు తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో దాట్ల సుమన్, రవిశంకర్, సర్వయ్య,మోహన్, శరత్, విజయ, శేషమ్మ,ఎరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్).–** మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం కార్యక్రమాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ ఒక చారిత్రాత్మక విప్లవం అని అన్నారు.అలాగే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. మన రాష్ట్రం లో అర్హులైన ప్రతి పేద వాడికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి రేషన్ కార్డులు ద్వారా దాదాపు 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయటానికి రూ 13 వేల 500 కోట్లు ఖర్చు అవుతుందని, ఈ పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ, ఏవో వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కె



ఖదీర్, ఊకే బుచ్చయ్య, చాట్ల పద్మ, ధార అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర 'యర్రా'ని కాంతి శ్రీకాంత్

**-ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు**
**-సీపీఐ (ఎం) అఖిల భారత మహాసభ సైతం నివాళి : తమ్మినేని,-మధురై నుంచి ఖమ్మం చేరిన శ్రీకాంత్ భౌతికకాయం**
**-ప్రకాశ్ నగర్ నుంచి బైక్ ర్యాలీగా సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయానికి..**
**-పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు.....**
**-శ్రీకాంత్‌కు నివాళులు అర్పించిన సీపీఐ (ఎం) నేతలు తమ్మినేని, పోతినేని, నున్నా, మచ్చా, ఎంపీ వద్దిరాజు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల, మాజీ ఎమ్మెల్యే సండ్ర, సీపీఐ నేతలు బాగం, దండి, కాంగ్రెస్ నేతలు దుర్గాప్రసాద్, పోట్ల, దయాకర్ రెడ్డి, మాస్ లైన్ నేత గుర్రం, టీడీపీ, ఎన్డీ, వివిధ పార్టీల నేతలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సీపీఐ (ఎం) అఖిలభారత 24వ మహాసభల ప్రతినిధిగా మధురై వెళ్లి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతికి పలువురు నేతలు, ప్రముఖులు నివాళులర్పించారు. మధురై లోని అపోలో ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందిన ఆయన భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం తీసుకొని వచ్చారు. పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీగా ప్రకాష్ నగర్ నుంచి చర్చి కాంపౌండ్ మీదుగా మమత హాస్పిటల్ కు తీసుకొని వెళ్లారు. అక్కడ బాడీ డీకాంపోజ్ కాకుండా రసాయన చర్యలు పూర్తయ్యాక తిరిగి బైక్ ర్యాలీగా సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయానికి భౌతికకాయాన్ని తీసుకొని వచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు ఓ గంటపాటు భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. వివిధ పార్టీల నేతలు, పలువురు ప్రముఖులు, సీపీఐ (ఎం) కార్యకర్తలు, శ్రీకాంత్ అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... ప్రజా ఉద్యమాలకు, సీపీఐ (ఎం) పార్టీకి యర్రా శ్రీకాంత్ మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. సీపీఐ (ఎం) అఖిలభారత 24 మహాసభలతో పాటు పార్టీ కేంద్ర కమిటీ ఆయన మృతికి సంతాపం తెలిపినట్లు పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కమిటీ తరఫున మరోసారి నివాళులర్పిస్తున్నట్లు ప్రకటించారు. సంతాప సభ అనంతరం శ్రీకాంత్ భౌతికకాయాన్ని స్థానిక శ్రీనివాస్ నగర్ లోని తన స్వగృహానికి బైక్ ర్యాలీగా తీసుకొని వెళ్లారు.

### మాకే ధైర్యం చెప్పాడు: పోతినేని సుదర్శన్

మార్చి 31వ తేదీన పార్టీ అఖిలభారత మహాసభలకు ఎంతో ఉత్సాహంగా బయలుదేరి వెళ్ళాము... అంతలోనే శ్రీకాంత్ అకాల మృతి చెందడం దిగ్భ్రాంతిని కలిగించిందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు వ్యాఖ్యానించారు. 1వ తేదీన మధురై చేరుకున్నామని తెలిపారు. 2, 3వ తేదీ రాత్రి వాంతులు, విరేచనాలు అయ్యాయని తన రూమ్మేట్ వెంకట్రాములు ద్వారా తెలిసిందన్నారు. ఆ వెంటనే మధురై లోని అపోలో హాస్పిటల్‌కి వెళ్లి ఈసీజీ తీయించామన్నారు. సంబంధిత రిపోర్టును ఖమ్మంలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ పొన్నం సుబ్బారావు గారికి వాట్సాప్ ద్వారా పంపించామని తెలిపారు. గతంలోనే శ్రీకాంత్‌కు రెండు స్టంట్లు వేశారని, మరోసారి ఇలా జరగటంతో క్యాథ్‌ల్యాబ్ లోకి తీసుకెళుతున్నప్పుడు 'ఏమి కాదు.. ధైర్యంగా ఉండాలని' చెబుతుంటే... ' ఏమి కాదన్నా... నాకు ఇదేం కొత్త కాదుగా.. మీరూ ధైర్యంగా ఉండండి' అని తిరిగి మాకే ధైర్యం చెప్పారని పోతినేని ఆవేదన వెలిబుచ్చారు. చికిత్సల తర్వాత కొంత కోలుకున్న శ్రీకాంత్ ఆ తర్వాత ఆదివారం మరోసారి స్ట్రోక్ రావడంతో తట్టుకోలేకపోయారని ఆవేదన చెందారు. కార్డియాక్ అరెస్ట్ కావటంతో సీఆర్పీ చేసినా ప్రయోజనం లేకపోవడంతో ప్రాణాపాయం నుంచి తప్పించలేకపోయామని డాక్టర్లు తెలిపినట్లు పోతినేని చెప్పారు. శ్రీకాంత్ ముగ్గురు కుమారుల్లో ఒకరు అమెరికాలో ఉంటున్న నేపథ్యంలో బుధవారం ఆయనకు తుది వీడ్కోలు పలకనున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### మొదటిసారి డెలిగేట్‌తో శ్రీకాంత్ సంతోషం: నున్నా

అఖిలభారత మహాసభలకు మొదటిసారి ప్రతినిధిగా ఎంపిక కావడంపై శ్రీకాంత్ ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారని... కానీ అవే తన చివరి మహాసభలు అవుతాయని ఊహించలేకపోయామని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా నుంచి తనతో పాటు శ్రీకాంత్, మాచర్ల భారతి అఖిలభారత మహాసభలకు ప్రతినిధులుగా వెళ్లామన్నారు. మహాసభలకు వెళ్లేటప్పుడు పోతినేని తో పాటు తామంతా రైల్లో కలిసి వెళ్లామని, తిరిగి వచ్చేటప్పుడు శ్రీకాంత్ తమతో లేకపోవడం బాధాకరమన్నారు. సమ సమాజం కోసం నిరంతరం తపించిన శ్రీకాంత్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఇప్పుడు తమ ముందున్న కర్తవ్యం అన్నారు. పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ తరఫున సంతాపం వెలిబుచ్చారు.

### కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు: బాగం

కమ్యూనిస్టు ఉద్యమానికి శ్రీకాంత్ మరణం తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. నవ్వుతూ ఎప్పుడూ ఉల్లాసంగా ఉండే శ్రీకాంత్ తో తన అనుబంధం 30 ఏళ్లుగా కొనసాగుతుందన్నారు. మార్క్సిస్టు పార్టీకి యర్రా వెంకన్న కాలం నుంచి నేటి వరకు యర్రా కుటుంబం అనుబంధం కొనసాగుతూనే ఉందన్నారు. ఆ కుటుంబం పార్టీకి తో అండ అని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు శ్రీకాంత్ మరణం తీరని లోటు అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ వ్యాఖ్యానించారు.

### శ్రీకాంత్ మరణం జీర్ణించుకోలేకపోతున్నాం: రాయల, పోట్ల, పువ్వాళ్ల

శ్రీకాంత్ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఉద్యమ సమయంలో శ్రీకాంత్‌తో కలిసి పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. రైతు సమస్యలు, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న సంఘటనలను స్మరించుకున్నారు.

### శ్రీకాంత్ మరణం ప్రజలందరికీ తీరని లోటు: ఎంపీ వద్దిరాజు, సండ్ర వెంకటవీరయ్య

శ్రీకాంత్ మరణం సీపీఐ (ఎం) కే కాదు ప్రజలందరికీ తీరని లోటని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. మనోధైర్యం కోల్పోకుండా వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. విద్యార్థి ఉద్యమ కాలం నుంచి శ్రీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత సండ్ర వెంకట వీరయ్య గుర్తు చేసుకున్నారు.

### మార్కెట్‌లో శ్రీకాంత్ లోటు పూడ్చలేనిది: గుర్రం అచ్చయ్య

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో శ్రీకాంత్ లేని లోటు పూడ్చలేనిదని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ నేత గుర్రం అచ్చయ్య స్పష్టం చేశారు. రైతులకు, తమకు తీరని నష్టమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి బాధాకరమని సంతాపం తెలిపారు. వీరితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి దేవరెడ్డి విజయ్, సీపీఐ (ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు మధు, వంగూరిరాములు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, సీనియర్ నాయకులు పి.సోమయ్య, ఎం.సుబ్బారావు, తాతా భాస్కర్‌రావు, బత్తినేని వెంకటేశ్వర రావు, బిల్డింగ్ వర్కర్స్ రాష్ట్ర నాయకులు ఆర్.కోటంరాజు, డాక్టర్ సి.భారవి, మాజీ మున్సిపల్ చైర్మన్ అఫ్రోజ్ సమీనా, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, ఎస్కే ఖాసీం, గిరి, కోలా లక్ష్మీనారాయణ, సిపిఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, సీనియర్ అడ్వకేట్ ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, టిఆర్ఎస్ నగర కార్యదర్శి పగడాల నాగరాజు, కుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, అన్నం సేవా ఫౌండేషన్ శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, జిల్లా ప్రజా సంఘాల బాధ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీతో పాటు, వివిధ

















## బాధిత కుటుంబాలకు యువకుల సాయం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియ ల్8) కారేపల్లి మండలంలో పోలం పల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న వాంకుడోత్ లక్ష్మ, పేద వృద్దురాలల్కైన దారావత్ ఈరి కుటుంబాలకు ఆ గ్రామ యువత అండా నిలిచారు.యువకులు తలా కొంత పైకం వేసుకోని రెండు కుటుంబాలకు 50 కేజీల బియ్యం చొప్పున 100 క్వింటాళ్ల బియ్యాన్ని సోమవారం గ్రామ పెద్దల చేతుల మీదిగా బాధిత కుటుంబాలకు అందించారు.వాంకుడోత్ లక్ష్మ అనారోగ్యం మంచనా పడటం వైద్య ఖర్చులకు గ్రామస్తులు రూ.18వేల సాయం అందించారు.పేద కుటుంబాలను ఆదుకోవటానికి ముందుకు వచ్చి సాయం అందించిన యువత,గ్రామస్తుల దాతృత్వాన్ని గ్రామ పెద్దలు కొనియాడారు.యువత గ్రామాభివృద్ధి లో సైతం ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.గతంలో కూడా గ్రామస్తులు, యువత కలిసి మానతసాయం అందించారని గ్రామస్తులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్,బోడ అశోక్, జర్పుల ధోనీ, వినోద్, సక్రియ, వినాయక్, రాజ్‌కుమార్,నవీన్ ఆకాష్ పాల్గొన్నారు.

## గురుకుల సీట్లు సాధించిన కారేపల్లి పాఠశాల విద్యార్థులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్7)మండల ప్రాధమిక పాఠశాల విద్యార్థులు తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి సీటు సాధించినట్లు హెచ్ఎం రమేష్ తెలిపారు. పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా వారిలో ముండ్ల శివరాజ్‌కుమార్,ఆదెర్ల రాగదీపక్‌లు గురుకు లంలో 5వ తరగతి ప్రవేశానికి సీట్లు పొందా రని తెలిపారు. సీటు సాధించిన విద్యార్థులను హెచ్ఎం అభినందించారు .తమ పాఠశాలలో విద్యార్థులకు వివిధ ప్రవేశ పరీక్షలకు సన్నద్ధం చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగదీప్తి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి.....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-పెండింగ్ ప్రజావాణి అర్జీలను వెంటనే డిస్పోజ్ చేయాలి**

**-ప్రతి శుక్రవారం ప్రజావాణి అర్జీల పరిష్కారంపై సమీక్ష, -ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి శ్రీను తమ భూమి, బావి సీతారామ ప్రాజెక్టు పాలేరు లింక్ కేనాల్ క్రింద పోయాయని, బావికి సంబంధించిన పరిహారం సొమ్ము జమ కావడం లేదని, వీటిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింత`కాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన తాళ్లూరి వెంగళరావు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 112/ఏ లో 5 ఎకరాలలో మూడు ఎకరాల్లో గ్రీన్ హైవేకు వెళ్లాయని, తమ భూములకు అవసరమైన సర్వీస్ రోడ్డును వెంటనే నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని మండల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం పట్టణానికి చెందిన షేక్ బడే సాహేబ్ తాను దివ్యాంగుడినని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం రాధాకృష్ణ నగర్ కు చెందిన జాస్తి చంద్రశేఖర్ డ్రైనేజ్ కాలుష్య నీరుతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డ్రైనేజ్ కెనాల్ సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవ సరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ కార్యాలయాల నుంచి వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి నివేదిక అందించాలని సూచించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష ఉంటుందని అన్నారు.ప్రజావాణిలో మనకు వచ్చే దరఖాస్తులు మన పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్ణయం, మార్గదర్శకాలపై స్పష్టత లేని పక్షంలో ఆ దరఖాస్తుదారులకు సరైన కారణాలు తెలుపుతూ సమాధానం రాయాలని, ప్రజలను మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు 300 పైగా దరఖాస్తులు పంపితే 151 మాత్రమే స్పందన వచ్చిందని, ముఖ్య ప్రణాళిక అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమీషనర్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల వద్ద అధికంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి.....



**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-పంటల మార్పిడి విధానం అమలుపై రైతులు దృష్టి సారించాలి**

**-రైతులలో నమ్మకం కలిగించేలా అధికార యంత్రాంగం, సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయాలి**

**-లంకాసాగర్ ప్రాజెక్ట్ కట్టపై బైక్ పై ప్రయాణించి క్షేత్రస్థాయిలో నీటి లెవల్స్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం / పెనుబల్లి, ఏప్రిల్ - 07: సూర్య మేజర్ న్యూస్ :-**

రైతులకు ఎలాంటి వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన ఇబ్బందులు కలుగకుండా పంటకు లాభాలు పెంచడమే లక్ష్యంగా యంత్రాంగం సమన్వయంతో ముందస్తు కార్యచరణ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలం అడవిమల్లెల గ్రామంలోని లంకాసాగర్ చిన్న తరహా ప్రాజెక్ట్ ను రైతులు, అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. లంకాసాగర్ ప్రాజెక్ట్ కట్టపై కలెక్టర్, బైక్ పై ప్రయాణించి క్షేత్రస్థాయిలో నీటి లెవల్స్ ను పర్యవేక్షించారు. రైతులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వాస్తవ పరిస్థితులను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ కట్టిన తర్వాత ఇంతవరకు సిల్ట్ తొలగించలేదని సిల్ట్ తొలగిస్తే వాటర్ స్టోరేజ్ పెరుగుతుందని రైతులు కలెక్టర్ కు వివరించారు. లంకాసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు తనకు పంపాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పంట మార్పిడి పద్ధతిని అలవార్చుకోవాలని లాభాలు వచ్చే పంటలపై దష్టి సారించాలన్నారు. లంకాసాగర్ ప్రాజెక్ట్ వద్ద టూరిజం అభివృద్ధి కి సాధ్యాసాధ్యాలు అంచనా వేస్తామని తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా వేసిన పంట వలన రైతులు నష్టపోతున్నారని, రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన కల్గి ఉండాలని, పంటల మార్పిడి పై అవసరమైన సహాయ, సహకారాలు, జిల్లా అధికారులు అందిస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.గతంలో సంవత్సరానికి ఎకరానికి వరిపై లాభం వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నారని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు.



ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు.మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.



రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు. నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ ఏర్పాటు చేశామని తెలిపారు. వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు , త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కోతుల సమస్యలు ఉన్నాయని రైతులు తెలుపగా, అటవీశాఖ ఆధ్వర్యంలో అడవిలో పండ్ల చెట్ల పెంపకం చేపట్టారని 3 ఏండ్లలో వాటిని అడవిలోకి వాపస్ పంపే ప్రక్రియ చెప్పడతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, తహసీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్‌లోని సన్న బియ్యంతో భోజనం

**- కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్**

**- కరాలపాడులో లబ్ధిదారుని ఇంట సహాపంతి భోజనం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేసిన సన్న బియ్యంతో వండిన భోజనాన్ని లబ్ధిదారుని ఇంటిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు సహపంతి భోజనం చేశారు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అందించిన రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పథకం అమలు అవుతున్న నేపథ్యంలో లబ్ధిదారుల వద్దకు వెళ్లి రేషన్ షాపులో అందించిన సన్న బియ్యంతో భోజనం తిని బియ్యం నాణ్యత ప్రమాణాలను డాక్టర్ మట్ట దయానంద్ స్వయంగా తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పెనుబల్లి మండలం కరాలపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో రేషన్ బియ్యం లబ్ధిదారుల సోమవారం కలుసుకొని ఒక లబ్ధిదారుడు గొల్లమందుల రాములు ఇంట వారి కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం తో వండిన భోజనాన్ని స్వీకరించారు. రేషన్ షాప్ ల ద్వారా పేదవాడికి సన్న బియ్యం అందించి తమ



ఆకలిని తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి తుమ్మల, పొంగులేటి, ఉత్తంకుమార్ రెడ్డి, దానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద లకు కరాలపాడు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరావు, ఆళ్ల నరేంద్ర, ఆళ్ల రాజ ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పైకి దూసుకొచ్చిన లారీ

**- 9వ తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం**

**- స్కూల్ నుండి ఇంటికి వెళుతుండగా ప్రమాదం**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సైకిల్ పై రోడ్డు దాటుతున్న విద్యార్థి పైకి లారీ దూసుకొచ్చిన ఘటనలలో విద్యార్థికి తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం చోడవరం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సడియం వంశి 9వ తరగతి చదువుతున్నాడు. హాఫ్ డే స్కూల్ కావడంతో మధ్యాహ్నం స్కూల్ ముగించుకుని తన మిత్రులతో కలిసి వీఎం బంజర సెంటర్లో సైకిల్ కి గాలి కొట్టించుకొని కొత్తగూడెం వెళ్లే రోడ్డు వైపుగా ముగ్గురు మిత్రులు సైకిల్ పై చోడవరం గ్రామానికి వెళుతున్నారు. పెనుబల్లి గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం సమీపంలో యూటర్న్ వద్ద కొత్తగూడెం వైపు నుండి విజయవాడ వైపు వెళుతున్న లారీ సైకిల్ ఉన్న విద్యార్థి వంశీ పైకి దూసుకు రావడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో విద్యార్థి వంశీ పై ముందు టైరు ఎక్కడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. సైకిల్ లారీ టైర్ల కింద పడి ధ్వంసం అయింది. తక్షణమే ప్రమాద స్థలికి చేరుకున్న వియ్యం బంజర పోలీసులు కానిస్టేబుల్స్ రాజమల్లు, పుల్లయ్య, డ్రైవర్ వీర రాఘవులు బాధితుడిని స్థానికల సహాయంతో సమీపంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం 108 లో ఖమ్మం తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్ కి తరలించి డ్రైవర్ని అదుపులోకి తీసుకొన్నారు. వీఎం బంజర్ ఎస్ ఐ కే వెంకటేష్ విచారణ చేపట్టారు.

# భూ నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించాలి

**- గ్రామ సభలో డాక్టర్ మట్టా దయానంద్**






**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సీతారామ ప్రాజెక్టు కాలువకు సిరిపల్లి మండలంలో భూ సేకరణకు సోమవారం గ్రామసభ నిర్వహించారు.సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా పెనుబల్లి మండలంలోని ఏరుగట్ల గ్రామంలో 9 ఎకరాల భూమి,రామచంద్రపురం గ్రామంలో 34 గుంటల భూములను రైతులు కోల్పోనున్నారు. భూములు కోల్పోతున్న రైతులతో పెనుబల్లి మండల తాసిల్దార్ గంట ప్రతాప్, సోమవారం గ్రామసభను నిర్వహించారు.

ఈ గ్రామ సభలో కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ పాల్గొని రైతులతో చర్చించారు. భూములు కోల్పోతున్న రైతులు తమకు నష్ట పరిహారం చెల్లించాలని కోరడంతో గ్రీన్ఫీల్డ్ హైవే నిర్వాసితుల అందించిన తరహాలో సీతారామ ప్రాజెక్టు ప్యాకేజీ 6 కింద భూములను కోల్పోతున్న రైతులకు తగిన నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని డాక్టర్ మట్ట దయానంద్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భాస్కర్, సర్వేయర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు షేక్ కరిముల్లా మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2కే రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

**- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా....**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఆరోగ్య సమస్యలపై ప్రజలు అవగాహన కల్గిఉండాలని, మంచి ఆహార అలవాట్లతో పాటు పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవని సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓల్డ్ సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు వైద్యులతో కలిసి రన్ లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. దినచర్యలో భాగంగా ఆరోగ్యకరమైన మార్పులతో జీవన నాణ్యత గణనీయంగా పెరుగుతుందన్నారు. తగినంత నీరు త్రాగడం, సమతుల్య భోజనం, క్రమం తప్పకుండా శారీరక శ్రమ, తగినంత నాణ్యమైన నిద్ర, ఒత్తిడి తగ్గించుకోవడం, క్రమం తప్పకుండా పరీక్షలతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు నర్సులు, లైన్స్ క్లబ్ వారు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి నియోజకవర్గం లో అకాలంగా వచ్చిన వడగండ్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వరి మొక్కజొన్న మామిడి రైతులు పూర్తిగా దెబ్బతిన్నారని అటు రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అకాల వర్షం వడగండ్లు రైతులకు కన్నీళు మిగిల్చేయని ఒరికాళ్ళలో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని అదేవిధంగా మొక్కజొన్న పంట దెబ్బతిందని వీటితోపాటు మామిడి రైతులు గాలివానకు మామిడికాయలు రాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని దానితోపాటు వడగండ్ల పడటంతో ఉన్న కాయలు కూడా పనికి వచ్చే పరిస్థితి లేదని ఎట్టి నష్టాన్ని ప్రభుత్వం అంచనా ఏసి ఒరి రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు మొక్కజొన్న రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలు మామిడి రైతులకు 50 వేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించి ఆదుకోవాలని వాటితో పాటు ఈ ప్రాంతంలో మిర్చి రైతులు కళ్ళల్లో ఉన్న మిర్చి పూర్తిగా తడిసిపోయిందని ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం చేయాలని దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు కిరణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో వృద్ధుల కి మతిస్థిమితం లేనివారికి ఆహారము పండ్లు మిఠాయిలు అందించారు ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థా పకురాలు నిస్సి మంచు కిరణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కార్ ఉంటే చాలు ....బారాఖూన్ మాఫ్

-వెనక నుండి ఏనుగులు పోయిన ముందు నుండి మాత్రం దోమ కూడా పోకూడదు

- సింగరేణి హెడ్ ఆఫీస్ లోకి ప్రవేశించాలంటే కారు ఉంటే చాలు

- ఈ విషయంలో చర్య తీసుకుంటామని చెప్పిన జిఎం పర్సనల్.

- సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏమి జరుగుతోంది!?.

- ద్విచక్ర వాహనాలపై ఆంక్షలు విధించిన శాఖ సిబ్బంది చేస్తుందేమిటి!.

**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్)-**
వెనక నుండి ఏనుగులు పోయినా పరవాలేదు... కానీ ముందు నుండి మాత్రం ఒక్క దోమ కూడా పోకూడదన్న సామెతను నిజం చేస్తున్నది సింగరేణి హెడ్ ఆఫీస్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్. నిత్యం హెడ్ ఆఫీస్ లో అనేక పనుల నిమిత్తం సామాన్య జనం తో పాటు సంస్థలో పనిచేసే ఉద్యోగులు వెళ్తుంటారు. అయితే సెక్యూరిటీ డిపార్ట్మెంట్ వారు లోపలికి వెళ్లే వారి వివరాలను, సెల్ నెంబర్ ను రిజిస్టర్ లో నమోదు చేసుకోవడం ఇక్కడ జరుగుతున్న దినచర్య. అయితే కారు లో వెళ్లే వాళ్లు ఎవరైనా సరే ఈ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ వారికి అనవసరం.... కనీసం కార్ లోపల ఎవరున్నారో తెలియనప్పటికీ సెల్యూట్ మాత్రం తప్పనిసరిగా చేస్తుంటారు. కారు లోపల ఉన్న వారు అధికారే కావచ్చు, కాంట్రాక్టర్లే కావచ్చు, సింగరేణి ఉద్యోగులే కావచ్చు,లేక పైరవి కారులు, ఇతర సంఘ విద్రోహ శక్తులు కావచ్చు సెక్యూరిటీ వారికి అనవసరం పైగా వారికి ఖడక్ సెల్యూట్ కొట్టి పంపడమే వారి విధిగా భావిస్తున్నారు. కానీ ద్విచక్ర వాహనం పై వెళ్లే వారు, కాలినడగన లోనికి వెళ్లాలనుకునే వారిని సవా లక్ష ప్రశ్నలు వేసి వివరాల పేరుతో గేటు వద్ద నిలబెట్టి మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇటీవల కొందరు పత్రిక విలేకరులమని హెడ్ ఆఫీస్ లోకి వెళ్లి నానా రభసా చేయడంతో విజిలెన్స్ శాఖ వారు కొన్ని అంక్షలు విధించారు. అక్రిడేషన్ కార్డు ఉన్న విలేకరులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని చెప్పడంతో కొంతమంది వెనక్కు తగ్గినట్లు తెలి సింది. ఈ విషయం పై ఇటీవల కొత్తగూడెంలో జరిగిన కోల్ ఇండియా స్థాయి క్రీడలు పోటీ సందర్భంగా సింగరేణి అధికార ప్రతినిధి, జీఎం పర్సనల్ దృష్టికి ఒక విలేకరు తీసుకు వెళ్లడం జరిగింది. దీంతో స్పందించిన జనరల్ మేనేజర్ పర్సనల్ భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకుంటామని చెప్పినప్పటికీ పరిస్థితుల్లో మార్పు రాలేదన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని పలువురు సూచిస్తున్నారు.కానీ దొడ్డి దారిన వెళ్లే కొంతమందికి గేటు వద్ద ఉండే సెక్యూరిటీ డిపార్ట్మెంట్ వారితో సంబంధాలు ఉన్నట్లు తెలిసింది. కాగా సింగరేణి లో పనిచేసే ఇతర ఏరియాలకు చెందిన కార్మికులు లోనికి వెళ్లాలంటే ఈసీ నెంబర్, పేరు వివరాలను గేటు వద్ద నమోదు చేయించుకోవాలి. ఈ క్రమంలో గేటు వద్ద ఎక్కువ సమయం తీసుకోవడంతో లోనికి వెళ్లి పనులను చేసుకోలేకపోతున్నామని కొందరు వాపోయారు. అంతేగాక ద్విచక్ర వాహనాలు సింగరేణి ప్రధాన కార్యాలయంలోకి వెళ్ళరాదు అంటూ ఆంక్షలు విధించిన సంబంధిత శాఖ సిబ్బంది అధికారులు చేస్తున్నది ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న సీఎం ఓ స్థాయి అధికారి అక్రమాలకు పాల్పడ్డారని శాఖ అధికారులు దాడులు నిర్వహించడం జరిగింది. ఆ దాడులకు సంబంధించి విషయాలను ఇప్పటివరకు ఎందుకు బయట పెట్టలేదు అనే అంశం కూడా చర్చనియంశంగా మారింది. కాగావిజిలెన్స్ నిర్వహించిన దాడులు విషయం ఏ స్థాయిలో ఉందో నేటికైనా బహిర్గతం చేసే అవకాశాలు ఉన్నాయా లేదా అనేది ఒక మిస్టరీగానే ఉంది. ఏది ఏమైనప్పటికీ సింగరేణి ప్రధాన గేటు వద్ద ఉండే సెక్యూరిటీ లోనికి వెళ్లే ఉద్యోగులను ఇతర వ్యక్తులను ఇబ్బందులు పెడుతున్నా న్న విషయంలో మాత్రం సందేహం లేదు.




# కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్‌లో పర్యటించిన ఎఫ్డిఓ కోటేశ్వరరావు

-అటవీ జంతువులకు నీటి ఏర్పాట్ల పరిశీలన

-మొక్కల పెంపకంపై అటవీ అధికారులకు పలు సూచనలు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**
మండలంలోని సూరారం రిజర్వు ఫారెస్ట్ లో సోమవారం కొత్తగూడెం ఫారెస్ట్ డివిజినల్ అధికారి యు కోటేశ్వరరావు పర్యటించారు. జూలూరు పాడు అటవీ రేంజ్ పరిధిలోని సూరారం గ్రామ సమీపంలో గల కనకగిరి రిజర్వు ఫారెస్ట్ ను పరిశీలించి వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అటవీ జంతుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటి సాసర్ లను పరిశీలించారు.రిజర్వ్ ఫారెస్ట్ లో అగ్ని ప్రమాదాల సంభవిం చకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతారం నుండి నల్లబండ బోడు గ్రామం వరకు రోడ్డుకి ఇరువైపులా నాటిన ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను పరిశిలించి,మొక్కల పెరుగుదల కు తీసుకొనవలసిన చర్యల గురించి సిబ్బందికి ఆదేశాలు చేసారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎఫ్ఆర్ఓ జి ప్రసాదరావు, గుండెపుడి డిఆర్ఓ ఎస్కె నాసర్ బి, జూలూరుపాడు ఎఫ్ఎస్ఓ ఎం హనుమంతు, గుండెపూడి ఎఫ్బిఓ డి కిషన్, సూరారం ఎఫ్బిఓ శ్రీలత పాల్గొన్నారు.



# సిపిఎం నాయకులు శ్రీకాంత్ మృతికి ఆర్జేసి కృష్ణ సంతాపం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సీపీఐ (ఎం) సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ అకాల మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్,నాయకులు గుండాల కృష్ణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తమిళనాడులోని మధురైలో జరుగుతున్న పార్టీ సమావే శాలకు హాజరైన శ్రీకాంత్ గుండెపోటుకు గురై అకాల మృత్యువుకు లోనయ్యారని తెలిసి ఆయన దిగ్భ్రాంతి చెందారు.సీపీఎం ఖమ్మం నగర కార్యదర్శిగా, కార్మిక నాయకుడిగా పేదలు,బడుగు బలహీన వర్గాలు, కార్మికుల పక్షాన శ్రీకాంత్ ఎన్నో ఉద్యమాలు చేశారని కృష్ణ పేర్కొన్నారు. శ్రీకాంత్ నమ్మిన సిద్ధాంతం కోసం కడదాక కట్టుబడి ఉన్న మంచి నాయకుడిని ఆయన అన్నారు. శ్రీకాంత్ ను కోల్పోవడం బాధాకరమన్నా రు.ఆయన మృతి సిపిఎం పార్టీ తో పాటు త్రీ టౌన్ ప్రాంత వాసులకు, బీసీ వర్గాలకు ,మున్నూరు కాపులకు తీరని లోటని పేర్కొన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు కృష్ణ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# పికె ఓ.సి ప్రాజెక్ట్ మేనేజర్‌కి శుభాకాంక్షలు తెలిపిన టిబి జికెఎస్ నాయకులు

**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)-**
ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 కు ప్రాజెక్ట్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సౌరబ్ సుమన్ ను మణుగూరు ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు నేతృత్వంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు అందించారు.2025బి26 అర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధన లో ప్రత్యేక గుర్తింపు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నత స్థాయి అధికారుల మన్ననలు సంపాదించాలని వారు ఆకాంక్షించారు.గని ప్రగతి కోసం క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం ప్రదర్శిస్తూ రేయింబవళ్ళు కష్టించి పనిచేసే కార్మికులపై ప్రేమాభిమానాలు చాటుతూ వారిని మరింత ప్రోత్సహించి కార్మిక వర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ప్రమాద రహిత గని గా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని వారంత ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు ముకేశ్ కుమార్, బంగారి పవన్ కుమార్,జంగం రాజ్ కుమార్, నరేష ్,నాగరాజు పడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# బాలికోన్నత పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సోమవారం సత్తుపల్లి జిల్లాపరి షత్ బాలికోన్నత పాఠశాల లో ప్రధానో పాధ్యాయులు నీరుడు నాగేశ్వర రావు అధ్యక్షతన ఎస్ ఎస్ సి విద్యా ర్థులకు "వీడ్కోలు మరియు పాఠ శాల వార్షికోత్సవ" వేడుకలు నిర్వ హించినారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువే బంగారు భవిష్య త్తుకు ఆధారం అని తెలిపారు. 10 వ తరగతి తర్వాత ఏ ఏ కోర్సులు చెయ్యవచ్చో తెలిపారు . విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.పదవ తరగతి విద్యార్థులు ఈ పాఠశాలలో ఐదు సంవత్సరాలు చదివి విడిపోతున్నందుకు భాదను వ్యక్తం చేశారు . ఈ పాఠశాలలో చదివినందుకు మేము అదృష్టవం తులం అని విద్యార్థులు వారి స్వీట్ మెమోరీస్ ను పంచుకున్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు సీనియర్స్ ను ఆదర్శంగా తీసుకొని పాఠశాలను జిల్లాలో టాప్ ప్లేస్ లో ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు చేసిన డ్యాన్సులు మరియు స్కిట్ లు ప్రేక్షకులను ఆనందపరిచాయి. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ , కాంప్లెక్స్ హెచ్ ఏం పి. యాకూబ్ , పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంజెపి పాఠశాలను సందర్శించిన ఎఎంఓ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
బోనకల్ లోని స్థానిక ఎంజెపి గురుకుల పాఠశాలను సోమవారం ఎఎంఓ రవికుమార్ తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఎంఈఓ దామల్ల పుల్లయ్య లతో కలిసి సందర్శించారు. విద్యార్థుల తరగతి గదులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన అందించాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ప్రిన్సిపల్ జ్యోతిర్మయి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణతోపాటు తరగతి గదులు, వంటగది పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని సూచించారు.



## సత్యనారాయణపురం దర్గాలో ఘనంగా శ్రీ రామచంద్ర మూర్తి పట్టాభిషేకం





ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)- కుల మతాలకతీతంగా ఇల్లందుకు సమీపంలోని అటవి ప్రాంతంలో కొలువై ఉన్న హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గాలో ఆదివారం సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగిన విషయం పాఠకులకు విధితమే.మరుసటి సోమవారం దశమి రోజున శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమాన్ని కూడా వైభోపేతంగా జరిపించారు. సీతారాముల కళ్యాణం, శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాలను నాగుల్ మీరా దర్గా నందు గత కొన్నేళ్లుగా నిర్వహించడం ఆనవాయితీ మారింది. చైత్రశుద్ధ దశమి రోజున ప్రముఖ వేద పండితుల మంత్రోచ్చరణలతో శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమం కనుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం రాజదండం, రాజఖడ్గం, రాజముద్రిక ఒక్కొక్కటిగా స్వామివారికి అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.అనంతరం సాంస్కృత కార్యక్రమాలు జరిగాయి. పట్టాభిషేక కార్యక్రమాన్ని తొలగించడానికి ఇల్లందు పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు హజ్రత్ నాగుల్ మీరా దర్గా నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జాతీయ జమాతే ఇస్లామీ హింద్ సభ్యులకు శాలువాతో సత్కారం



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - జమాతే ఇస్లామీ హింద్ జాతీయ సభ్యత్వం పొందిన ముస్లిం సోదరులను ముస్లిం యువకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. సోమవారం మండల జమాతే ఇస్లామీ హింద్ మండల అధ్యక్షుడు ఎండి షాబీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో జాతీయ సభ్యత్వం పొందిన అష్రఫ్ హుస్సేన్ ముర్తుజా హుసం, షబానా, సాజీయా, షమీమ్, సుల్తానా, ఫాతిమున్నిసా బేగం, లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జమాతే ఇస్లామీ హింద్ చేపట్టే ప్రతి కార్యక్రమంలో భాగస్వాములై తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తామన్నారు. ముస్లింలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి తమ హక్కుల్ని కాపాడుకుంటామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వారందరినీ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, మస్తాన్, అన్వర్ యాకూబ్, సయీద్ హుస్సేన్, కమలషా, ఆసిఫ్, ఆబిద్, నాగులు మీర, షాహిద్, సమీ, పటేల్, రఫీ, జమాతే సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి మించిన సంపద లేదు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - మారుతున్న కాలానికి అనుగుణంగ ఆరోగ్య సమస్యలపై అవగాహనతో మెలుగుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన మరియు ఆనందభరితమైన జీవితాన్ని సాగించాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. సోమవారం స్థానిక బాబు క్యాంప్ గవర్నమెంట్ హైస్కూల్‌లో "ప్రపంచ ఆరోగ్య దినోత్సవ" సందర్భంగ జరిగిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతు ఆరోగ్యమే మహాభాగ్యమని,ఆరోగ్యానికి మించిన సంపద లేదన్నారు.ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాలంటే ఖచ్చితంగా మన జీవనశైలి పద్ధతులను మార్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగ దృఢంగా ఉంటారన్నారు. ఒత్తిడిని అధిగమించాలంటే దైనందిన జీవితంలో యోగా తప్పనిసరన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రాముఖ్యత గురించి డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జయలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం బాబు క్యాంపులో ఉన్న భవిత సెంటర్ ను సందర్శించారు అక్కడ పిల్లలకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, డిప్యూటీ డిఈఎంఒ ఫయాజుద్దీన్, పాఠశాల హెడ్మాస్టర్ నీరజ, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, చందర్ రావు, సునందిని తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో శాసనసభ్యులు పాయం పర్యటన





### రాయపాడులో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ

### పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం

ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని రాయపాడు అనంతోగు ముత్తాపురం గ్రామాలలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా రాయపాడు గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ గృహాలకు భూమి పూజలు నిర్వహించారు.అనంతోగు పంచాయతీలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ చేసారు.జాతీయ కాంగ్రెస్ పిలుపులో భాగంగా జై బాపు జై భీమ్ జై సన్నిధాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర ప్రదాత మహాత్మా గాంధీని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడదాన్ని జాతీయ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు ప్రజా వ్యతిరేకంగా ఉండటమే కాకుండా కుల మతాల మధ్య విధ్వంసం సృష్టించే విధంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజక ప్రభుత్వమని ఇప్పటికే అనేక అభివృద్ధి పథకాలు ప్రజలకు అందజేయడం జరిగిందని అందులో భాగంగా ప్రతి పేద వాడి ఇంటి కల నెరవేర్చేందుకు ఇంద్రమ్మ గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతుబంధు ఆత్మీయ భరోసా కూడా అందించడం జరిగిందని రాబోయే కాలంలో రూ 4000 పెన్షన్ అందించడం జరుగుతుందని, ప్రతి గ్రామం సుభిక్షంగా సురక్షితంగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, ఇప్పటికే అన్ని గ్రామాలలో 90 శాతం సిసి రోడ్లను పూర్తి చేసిందన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామాలలో పర్యటించాలని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవాలని అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం సత్తా చాటాలన్నారు. అనంతరం గ్రామస్తుల సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ కన్వీనర్ వాసం శ్రీకాంత్, కరకపల్లి సుధాకర్, సులకతాటి శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, వెండకట్ల పాపారావు, తాళ్లపల్లి వెంకన్న, పర్వీన్, సునీత, బుర్ర వెంకన్న, సత్యనారాయణ, సాబీర్, సుతారి కృష్ణ, శేఖర్, తులం ముత్తిలింగం, కుర్ర కమల, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్‌కు ఉచిత బియ్యంను పంపిణి చేసిన న్యాయమూర్తి జి. భానుమతి



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కొత్తగూడెం ఉన్న ట్రాంజెండర్స్ ,సెక్స్ వర్కర్స్‌కు ఉచిత బియ్యంను సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్‌కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సెక్యూర్ఎన్జీవో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## ముస్లింలకు రాజీవ్ యువ వికాసం పట్ల అవగాహన కల్పించాలి

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం పట్ల ముస్లింలకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల వారీగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ పథకం కింద ముస్లింలకు రూ.840 కోట్లు కేటాయించటం జరిగిందని, గత ప్రభుత్వంలో కూడా పలుమార్లు ధరఖాస్తు చేసినా అర్హులకు రుణాలు అందలేదనే ఉద్దేశ్యం తో ముస్లింలు రాజీవ్ యువ వికాసం పథకానికి ధరఖాస్తు చేసుకోవటానికి ఆసక్తి చూపటంలేదన్నారు. దరఖాస్తు చేసుకోవటానికి గడువు తేదీ సమీపిస్తుండటంతో జిల్లాల లోని మైనారిటీ సంక్షేమ అధికారులు తక్షణమే ఆయా నియోజకవర్గాల్లోని ముస్లిం మత పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి యువతకు అవగాన కార్యక్రమాలు నిర్వహించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. లేనియెడల ప్రభుత్వ లక్ష్యం నెరవేరక నీరుగారే ప్రమాదం ఉందన్నారు.

## వార్షికోత్సవాలు బడి పట్ల నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయి

### తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి





కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)- ప్రతి ఏడాది పాఠశాలలో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల నమ్మకం,విశ్వాసాన్ని నింపుతాయని తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పేర్కొన్నారు. సోమవారం 35 వార్డులో పీఎంశ్రీ కూలిలైన్ ప్రభుత్వఉన్నత పాఠశాల మొదటి వార్షికోత్సవంలో రుక్మాంగదర్ బండారి పాల్గొని విద్యార్థిని, విద్యార్థుల ను ద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది విద్యనే అని, ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యంపై దృష్టి సారించి గమ్యాన్ని చేరుకోవాల్సింది గా సూచించారు. ప్రధానోపాధ్యాయులు బి.లాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఉపాధ్యాయుల కృషితో తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మునిగ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బడీడు పిల్లలను బడికి పంపించాలని కోరారు.మొదటి వార్షికోత్సవం కార్యక్రమంలో భాగంగా కూలీ లైన్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.వార్షికోత్సవం సందర్భంగా బెస్ట్ స్టూడెంట్స్, బెస్ట్ ఫెర్ఫార్మన్స్, అటెండెన్స్ ఈ మూడింటిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు,మూమెంట్ లు, సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థిని విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లాల్ సింగ్, దేవిలాల్, ఊహ, రామారావు, హరిబాబు, స్పందన, విద్యార్థిని విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లో సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశురాములు సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి డాక్టర్ డి . లలిత, హెల్త్ ఆఫీసర్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు వారి వారి వ్యక్తిగత జీవితాలలో మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలన్నారు, అలాగే శారీరక శ్రమ అనగా వ్యాయామం తప్పనిసరిగా వారి వెసులుబాటును బట్టి ఉదయం, సాయంత్రం సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు. డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ముఖ్య ఉద్దేశం "ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు "అని, తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాన్నారు. చిన్నపిల్లల మరణాల రేటు ను పరిశీలిస్తే ఎక్కువ శాతం 28 రోజుల లోపు వయస్సు గల శిశువుల మరణాలే ఎక్కువగా ఉన్నాయని కాబట్టి ఆ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఫిట్ సెక్రెటరీ సిహెచ్. సాగర్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ కే.సౌజన్య, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, డాక్టర్ ఎం.పరశురాములు, మెడికల్ సూపర్డెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికోద్యమ శిఖరం బీటీ రణదీవే



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** కార్మికు ఉద్యమం పితామహుడు భేటీ రణధీవే ఆశయ సాధన కోసం ఆయన కన్న కలల సాకారం కోసం ప్రతి కార్మికుడు ఉద్యమించాలనీ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు డి వీరన్న, సూరం ఐలయ్య , భూక్య రమేష్ పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక సింగరేణి అడ్డాల మీద అమరజీవి బిటి రణదీవే వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న, ఐలయ్య, రమేష్ మాట్లాడుతూ కార్మిక ఉద్యమం నిర్మాతల్లో ఒకరైన బీటీ రణదీవే కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేశాడని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రైవేటు యాజమాన్యాలను నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కుల కాలరాస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చిన మహోన్నతమైన వ్యక్తి బీటీ రణదీవే అని వారు అన్నారు . ఆనాడు బి.టి. రణధీర ఇచ్చిన పిలుపులో భాగంగా భారతదేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గం కార్మికుల హక్కుల కోసం సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్మించిన చరిత్ర ఉందన్నారు . ఆ చరిత్రను తిరిగి పునర్ నిర్మించడానికి నేటి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు భూక్య రమేష్ , గుగులోత్ సక్రం, భంగి ,భాస్కర్, ప్రభాకర్, రాణి, స్వాతి, వెంకటేష్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ రివల్యూషన్ రిజల్ట్ ఇచ్చాకనే సప్లమెంటరి ఎగ్జామ్ ఫీజులు తీసుకోవాలి

### పి.డి.ఎస్.యు డిమాండ్




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** డిగ్రీ విద్యార్థుల 1,3,5 సెమిస్టర్ రివాల్యుయేషన్ రిజల్ట్ ఇచ్చాకనే విద్యార్థుల సంప్లమెంటరీ పరీక్ష ఫీజు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి శ్యామ్,ప్రణయ్ రాష్ట్ర నాయకులు ఇర్పా రాజేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 21 వేలకు పైగా రివాల్యుయేషన్ దరఖాస్తులు పెట్టుకుంటే ఇప్పటివరకు రిజల్ట్ ఇవ్వకుండా సప్లమెంటరీ ఎగ్జామ్స్ పెరుతో ఫీజు కట్టమని నోటీసు విడుదల చేయడంలో అంతర్యం ఏమిటో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సమాధానం చెప్పాలని వారన్నారు. ప్రైవేట్ కాలేజీలు ఈ పేరుతో విద్యార్థుల దగ్గర విచ్చలవిడిగా ఫీజుల దోపిడి చేస్తున్నారని ప్రైవేటు యజమాన్యాన్ని అడిగే నాధుడే లేడని వారన్నారు. యూనివర్సిటీ కూడా రివాల్యుయేషన్ రిజల్ట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ సల్పమెంటరీ ఎగ్జామ్ ఫీజులు కట్టాలంటూ జీవోలు జారీ చేయడం ఎందుకు అని వారన్నారు. యూనివర్సిటీ వి.సి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు. విద్యార్థులు ఈ దేశ అభివృద్ధికి ప్రధాన పాత్రధారులని వారు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే ఫీజులు చెల్లించలేదని రిజల్ట్ ఇవ్వకుండా,రివాల్యుయేషన్ కట్టి ఆ రిజల్ట్ కూడ ఇవ్వకుండా,డబ్బుల కోసం ఆశపడి కక్కుర్తి పడి ఈ విధంగా ఎగ్జామ్ ఫీజుల రూపంలో మళ్లీ జీవోలు విడుదల చేయడం సరైనది కాదని తక్షణమే రీవాల్యుయేషన్ రిజల్ట్,పెండింగ్లో ఉన్న డిగ్రీ సెమిస్టర్ రిజల్ట్ విడుదల చేయాలని వారు కోరారు. లేనిచో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన చేస్తామని యూనివర్సిటీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## ఆపరేషన్ కాగారును నిలుపుదల చేయాలి

### ఈనెల 25నజరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయండి!

### సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) -** ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండ ను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ నాయకురాలు వీరమళ్ళ ఉమ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈమేరకు వాల్ పోస్టర్స్ను నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఉక్లా, కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ కగార్ పేరుతో జరుగుతున్న హత్యాకాండ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలన్నారు. అఖిలభారత రైతు కూలీ సంఘం, ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభల ఆధ్వర్యంలో ఈనెల 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సు సనప పొమ్మయ్య,బొర్ర ఆనంద్ ఏఐకేఎంఎస్ ,తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుల అధ్యక్షతన వక్తలు జస్టిస్ చంద్రకుమార్ విశ్రాంత, హైకోర్టు న్యాయమూర్తి,కా,,పి టాన్యా అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షురాలు,ఎస్. ఝాన్సీ ఎఐకెఎంకెఎస్ కో-కన్వీనర్, ప్రసాదన్న ఎఐకెఎంకెఎస్ నాయకులు,బి.భాస్కర్ ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కెమిడి ఉప్పలయ్య తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి,ఎం.ప్రతాప్ రెడ్డి ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు,ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,అరెళ్ళి క్రిష్ణ ఐఎప్ టియు రాష్ట్ర అధ్యక్షులు, బానొత్ ఉక్ల ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు హత్యాకాండను జరుపుతూ, నిత్యం నరమేధం సృష్టిస్తూ,రక్తాన్ని ఏరులై పారుస్తున్నదని, అడవుల్లో ఉన్నటువంటి సహజ అటవీ, ఖనిజ సంపదను బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు దోచి పెడుతుందని ఆరోపించారు. అమాయక ఆదివాసి గిరిజనులను నిత్యం ఎన్కౌంటర్ల పేరుతో చంపి వేస్తూ, వారిని నక్సలైట్లుగా ముద్ర వేస్తూ, ప్రశ్నించిన వారిని కూడా జైల్లో నింపుతూ బేస్ క్యాంపులలో కూడా బందీలుగా నిర్బంధిస్తూ,ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి జాతిహననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయన్నారు.ఆదివాసీల పోరాటాల ఫలితంగా 1/70 చట్టం,అటవీ హక్కుల చట్టం, పెసాచట్టం, 2006 అటవీ హక్కుల చట్టం ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాలుగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారన్నారు. కార్మికుల ఐక్యతను చీల్చి వారి శ్రమను దోచుకునేందుకు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తెచ్చారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా దేశ ప్రజలు,యువకులు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు,మేధావులు పోరాడుతుంటే ఉక్కు పాదంతో అణచివేసి, ప్రశ్నించే వారిని కూడా జైల్లో బట్టి నిర్బంధిస్తున్నారన్నారు .జల్ జంగల్ జమీన్ ఆదివాసులకు అడవులపై పూర్తి హక్కుల ఆదివాసులకు దక్కాలని అడవుల సహజ సంపదను బలా కార్పొరేట్లకు దోచిపెట్టడాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియూ జిల్లా నాయకులు భూక్య కిషన్, వెంకటేశ్వర్లు, పివైఎల్ జిల్లా నాయకులు బానోత్ రాజేష్, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు నక్క లావణ్య, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### రోగులకు పండ్ల రసాలు పంపిణీ





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ ఆధ్వర్యంలో పిఎల్వి గుండబోయిన రామకృష్ణ ప్రాథమిక వైద్యశాలలో షుగర్ బీపీ పేషెంట్లకు పండ్ల రసాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలువురు ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో ప్రతి శనివారం పండ్ల రసాలు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే పలువురికి ఆరోగ్యంతో విద్య అనే పుస్తకాలను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలి అంటే మానసికంగా ఎటువంటి ఆలోచన ఉండకుండా, ప్రతిరోజు ఉదయాన్నే, యోగాను అనుసరిస్తూ, కూల్ డ్రింక్స్ కూల్ వాటర్ కు దూరంగా ఉండాలని ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలను పూర్తిగా మానేయాలని మానసిక ప్రశాంతత కోసం, కుటుంబ సభ్యులతో కలసి భోజనం చేయడంతో పాటు వారంలో ఒకరోజు బంధువుల గృహాలకు వెళ్లి వారితో కలిసి అనురాగాలు ఆప్యాయతలు పెంచుకోవాలని దాని ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు అంతే కాకుండా రోగాలు కూడా దరిచేరకుండా ఉంటాయని, అలాగే ప్రభుత్వం ద్వారా, వచ్చేటువంటి ఎన్డిడి ట్రైనింగ్ ప్రోగ్రామ్ వీడియోస్ పిల్లలకు చూపించడం ద్వారా, పిల్లలు రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో, ఆళ్లపల్లి యువజన విభాగం సభ్యులు, దీకొండ గణేష్, రెడ్డి మల్ల సమ్మయ్య,తోట రాజేష్ మూతిర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నీటిబిందువు – జల సింధువు “ విశిష్ట కార్యక్రమం

సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు, అభివృద్ధి

భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక

నీటి కుంటలుగా మూత పడిన ఓ.సి. సంపులు

ఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాలు ఏర్పాటు

రెండు కిలోమీటర్ల పరిధిలో సహజ చెరువులు, కుంటల్లో నీటి నిల్వకు చర్యలు

జీవావరణ వృద్ధికి, జలచరాలు, పశు పక్ష్యాదుల పెరుగుదలకు ఊతం

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి “సింగరేణి నీటిబింధువు – జల సింధువు” అనే నినాదంతో ఒక విశిష్ట పరాయవరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఏరియాఅ జీఎం లతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు– జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు ,సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయాలని నిర్ణయించారు.ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ దంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు. పైవిధంగా ఏర్పాటు చేసిన జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగాచేపట్టాలని నిర్ణయించారు.అలాగే సింగరేణి గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కూడా నిర్ణయించారు. పై చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగునీరు, సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని, వీటిలో చేపలు, కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చు అని భావిస్తున్నారు. సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ వారి సూచన మేరకు సింగరేణి సంస్థ ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఆరోగ్యంపై అవగాహన సదస్సు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సింగరేణి కార్పొరేట్ పరిధిలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు గర్భిణీ మహిళలకు, ఉద్యోగులకు సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి లలిత ఆరోగ్యం పై అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ముఖ్య ఉద్దేశం “ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు “, అని అనగా తల్లి,నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ముఖ్యముగా ఉద్యోగం చేసే మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మరి ముఖ్యంగా ప్రసూతి సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లను, పాటించవలసిన వ్యాయామాలను వివరిస్తూ ప్రతి ఒక్కరికి ఈ విషయాలపై అవగాహన ఉండాలని హాజరైన ఉద్యోగులకు,అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూ.సిఎంఓ నాగరాజు, డిప్యూ.సిఎంఓ (గైనకాలజిస్ట్) మాలతి, నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి పాల్గొన్నారు.

# ఎర్ర శ్రీకాంత్‌కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం ఘన నివాళి





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్న్యూస్)–** సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు, పోరాటయోధుడు ఎర్ర శ్రీకాంత్ భౌతికకాయాన్ని సందర్శించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెర పార్టీ పుల్లయ్య, ఎంబి నరసారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, సిఐటియు నాయకులు వెంకటరాజు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.సందర్భంగా జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎర్ర శ్రీకాంత్ పోరాటయోధుడని, మంచి నాయకున్ని ఖమ్మం జిల్లా ఉద్యమం కోల్పోయిందని కొనియాడారు. నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోరాటాలు ఉధృతంగా జరిగే నేటి సమయంలో పోరాడే నాయకులు కనుమరుగు కావడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు. ఎర్ర శ్రీకాంత్ పోరాటాలకు ఉద్యమాలకు నాయకత్వం వహించి ఉద్యమాలను ముందుకు నడిపించే ప్రతిమగల నాయకుడన్నారు. అటువంటి నాయకుడు మరణించడం ప్రజాతంత్ర ఉద్యమాలకు నష్టమన్నారు.ఎర్ర శ్రీకాంత్ మరణం నేటి తరానికి ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు.

# గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె ఏప్రిల్ 19న సమ్మె నోటీను సిఐటియు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 19వ తారీఖు నుండి సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సందర్భంగా సమ్మె నోటీసు ఖమ్మం రూరల్ మండలం సూపర్డెంట్ కు సోమవారం రోజు ఎంపీడీవో కార్యాలయం జలగం నగర్ లో ఇవ్వటం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు పాల్గొని అనంతరం మాట్లాడుతూ పంచాయతీ వర్కర్లకు 2003 అక్టోబర్ లో జరిగిన సంఘటన సందర్భంగా పంచాయతీ వర్కర్ల సమ్మె శిబిరం దగ్గరకు ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా పిసీసీ అధ్యక్షులుగా ఉన్న నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేస్తామని కనీస వేతనం 18000 తగ్గకుండా ఇస్తామని పియఫ్ ఈఎస్ ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని అధికారం ఖర్చు 15 నెలలు కావస్తున్నా నేటికీ ఇచ్చిన హామీలు చేయలేదని ఈ 15 నెలల కాలంలో అధికారులకు కమిషనర్లకు కలెక్టర్లకు డిపిఓలకు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి కి నీతి పత్రాలు ఇచ్చిన కానీ ఎలాంటి స్పందన రాలేదని చలో హైదరాబాద్ కార్యక్రమంలో నిర్వహించామని అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేని కారణంగా గత్యంతరం లేక అనివార్యంగా సమ్మె లోకి వెళ్లడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం అందించే పంచాయతీ వర్కర్ల యూనియన్ రాష్ట్ర నాయకులతో చర్చించి న్యాయమైన సమస్యను పరిష్కరించాలని అందుకు తగు చర్యలు ఏర్పాటు చేయాలని సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పంగా లాలయ్య మండల నాయకులు ధర్మేంద్ర ఉపేందర్ రామారావు మునేష్ వీరబాబు సైదులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ప్రజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి**

**-గ్రామాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలి**

**-లంకాసాగర్ ప్రాథమిక ఆర్యోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి, ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్యసేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ల్యాబ్, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు.మందుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు.ల్యాబరేటరీ పరిశీలించి, ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టేలీమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, వేంసూరు మండల తహసీల్దార్ గంటా ప్రతాప్, వైద్యాధికారులు డా. కిరణ్ కుమార్, పూలమ్మ, సుగుణదేవి, వాసు, నిర్మల కుమారి, కృష్ణవేణి, శ్రీను సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహా అన్నదానంతో ముగిసిన శ్రీరామనవమి వేడుకలు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస:**





శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని బురాన్ పురం భక్తాంజ నేయ స్వామి దేవాలయంలో సోమవారంతో శ్రీరామ నవమి వేడుకలు ముగిసాయి. ఆలయ చైర్మన్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సీతారా మచంద్ర స్వామి వారి కళ్యాణ మహో త్సవం, సోమవారం మహా అన్నదాన ప్రసాద కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయు డు, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్ హాజరయ్యారు. సాయంత్రం ఉత్సవ మూర్తులతో స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యు లు వద్దిరాజు రవిచంద్ర గారు హాజరై పల్లకి సేవలో పాల్గొన్నారు. భక్తి పాటలు, కోలాటాల నడుమ ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. రాపర్తి కుటు ంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో దేవాలయం చైర్మన్, కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ పర్యవేక్షిం చారు. సోమవారం మహా అన్నదానం కార్యక్రమంతో నవమీ వేడుకలు ముగిసాయి. అన్నదానం కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ ప్రారంభించారు. సుమారు 3000 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమ వీరభద్రం, 51 డివిజన్ కార్పొరేటర్ ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు..

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలి**

**-విద్యార్థులు పుస్తకాలు చదవడం దినచర్యగా అలవర్చుకోవాలి**

**-వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు ఆంగ్లభాష గ్రామర్ మెళుకువలు నేర్పించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







విద్యార్థులు పుస్తకాలు చదవడం దినచర్యగా అలవర్చుకోని, బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు .వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ, గ్రౌండ్, లైబ్రరీ, టాయిలెట్స్, త్రాగునీరు, కిచెన్ షెడ్ లను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో చెత్త, శిధిలాల వ్యర్థాలు ఏమిటని ప్రధాన ోప్యాయుని ప్రశ్నించారు. పాఠశాల ఆవరణ ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని, పాఠశాల పక్కన ఉన్న గ్రౌండ్ లోని పిచ్చి మొక్కలను తొలగించి, స్థలం చదును చేసి వాడుకలోకీ తీసుకొని రావాలని సూచించారు. ఇంత సువిశాలమైన గ్రౌండ్ ఉందని, దీనిలో ఫుట్ బాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేసి క్రీడలను పిల్లలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు.ఆనతరం తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బుక్ ని తీసుకొని విద్యార్థులను ఇంగ్లీష్ పాఠం చదవమని అడిగి ఇంగ్గిష్ పదాల ఉచ్చారణలో గ్రామర్ మెళుకువలు నేర్పించారు. పలువురు విద్యార్థులని మీరు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారు అని అడిగారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని పెద్ద పెద్ద ప్రయోగాలతో ముందుకు పోతుందని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది కలిగిన చెడు ప్రవర్తన వ్యక్తులు కనిపించిన చెప్పాలని అన్నారు. చెడు వద్దు చదువే ముద్దు అని విద్యార్థులకు ఉద్బోదించారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. వేసవికాలంలో ఖమ్మంలో కోడింగ్ సిస్టం ఏర్పాటు చేసి 50 కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, సమ్మర్ క్యాంపులో ఈ కోడింగ్ సిస్టంలో విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ పెంచడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లంక సాగర్ పిహెచ్సి ఆకస్మిక తనిఖీ

**-కలెక్టర్ ముజ్ మీమ్మల్ ఖాన్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**







ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మ్మిల్ ఖాన్ లంక సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, లంక సాగర్ ప్రాజెక్టుని ఆకస్మిక తనిఖీ నిర్వహించి పరిశీలిం చారు. లంక శేఖర్ పిహెచ్సిని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ని అడిగి తెలుసుకు న్నారు. లంక సాగర్ ప్రాజెక్టు వద్ద ఆయకట్టు పొలాల రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

మంగళవారం 08 ఏప్రిల్ 2025

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

## -బోనకల్ లో ఇందిరమ్మ ఇంటి నమూనాపై అవగాహన

## -తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీఓ ఆర్ రమాదేవి

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని బోనకల్ తహశీల్దార్, ఎంపీడీవో పున్నం చందర్, ఆర్ రమాదేవి లు అన్నారు. సోమవారం బోనకల్ లో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నమూనా ను పంచాయతీరాజ్ శాఖ సిబ్బందితో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇంటి నమూనా ద్వారా త్వరలో రాబోయే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులు ప్రభుత్వ నియమ నిబంధన ద్వారా ఏ విధంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు అధికారులు అవగాహన



కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏఈ శ్రీకాంత్, ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి, బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, పలు గ్రామపంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దాసాపురంలో వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన:- శీలం వెంకట నర్సిరెడ్డి

వైరాసూర్యమేజర్ న్యూస్:-



ఈ రోజు అనగా ది.07.04.2025సోమవారము దాచాపురం వరి కొనుగోలు కేంద్రం ను పరిశీలిం చడం జరిగింది. దాచాపురం లో దాదాపు 250 ఎకరాల వరకు వరి కోతలు పూర్తి అయినవి మండలంలో 23 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.అందరు రైతులు వరి కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ శ్రీ , వైరా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి గరికపాడు సొసైటీ చైర్మన్ అయిలూరి కృష్ణారెడ్డి వైరా వ్యవసాయ అధికారి మయన మంజుఖాన్ వ్యవసాయ విస్తరణ అధికారి సపవత్ సైదులు, రైతులు శీలం నాగి రెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి ,ముక్కర వెంకట కృష్ణ రెడ్డి , ముక్కర పుల్లారెడ్డి,సామల శివారెడ్డి,వేమిరెడ్డి బాల కోటరెడ్డి,ఇతరత్ర రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలి

## -గ్రామపంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను గ్రామపంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్ సోమవారం పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మస్టర్లను పరిశీలించారు. పథకం యొక్క ఉద్దేశ్యం ను కూలీలకు వివరించారు. నిబంధనల మేరకు పనులు చేయాలని కూలీలకు సూచించారు.ఉపాధి పథకం పనులు వినియోగించుకోవాలని సూచించారు.ప్రతీ కూలీ కూడ పథకం లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్,మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ,పథకం మేట్లు పి.కోటయ్య, పాకనాటి సీతారామరెడ్డి, ఆనం వెంకటరెడ్డి,కర్ల బాలస్వామి,పి.మాధవి, చింతమళ్ళ యశోద, పగడాల సైదులు,బిందె ముత్తయ్య, మందడి చంద్రయ్య,చింతమళ్ళ వెంకటరమణ,కే సుశీల,రాయి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రాసన కార్యక్రమం

## -చిన్నారికి ఆహారం తినిపిస్తున్న ఎస్సై సంతోష్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



కులాంతర వివాహం చేసుకున్న జంటకు కుమారుడు జన్మించడం జరిగింది.కులాంతర వివాహం చేసుకున్న హిందూ సోదరుడు గుంజులూరి జానీ - ముస్లిం సోదరి షేక్ షాజీదా కు ముద్దుల కుమారుడు జన్మించటం జరిగింది. జన్మించిన కుమారుడికి మేనమామ లేక మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కోనేరు ఆంజనేయ స్వామి దేవాలయం పూజారి మధుసూదన చార్యులు వేదమంత్రాలతో చిన్నారి తేజస్సుకు వెండి గిన్నెలో సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ అందరి సమక్షంలో అన్న ప్రసన్న కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ఆర్యవైశ్య సంఘం సభ్యుల ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం సంతోషం అన్నారు.సంఘ సభ్యులను అభినందించారు. నలుగురికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు బాబు ని చక్కగా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం,మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర నాగేశ్వరరావు,పవన్ కుమార్,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగూరి వాసవి,మాజీ ఎంపిటిసి దోసపాటి కల్పన వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలను అన్ని గ్రామాల్లో అధికారికంగా నిర్వహించాలి

## -తహసిల్దార్, ఎంపీడీవో లకు వినతి పత్రాలు అందజేసిన ఎమ్మార్పీఎస్, ఎల్ హెచ్ పి ఎస్ నేతలు

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ అధికారులు పాల్గొని అధికారికంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ ఎల్ హెచ్ పి ఎస్ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం మండల తాహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్ కు ఎమ్మార్పీఎస్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు పోటిబండ్ల ప్రసాద్ మాదిగ భూక్యా నాగేంద్రబాబు నాయక్ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను వాడవాడలా అంగరంగ వైభవంగా నిర్వహించాలని మండల పరిధిలో ఉన్న గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు రంగులు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసంఘ నాయకులు మామిడాల మోహన్ రావు, ఆదెర్ల లక్ష్మీనారాయణ, గోపి,ఎం వెంకటేశ్వర్లు, ఎస్ సైదులు, నంద్రు వెంకన్న, చక్రవర్తి అజ్మీరా ప్రేమ్ కుమార్, బాదవత్ నాగరాజు, రాము, వెంకన్న, శ్రీను, నంద, ప్రవీణ్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ రికార్డులు ఆకస్మిక తనిఖీ

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



సోమవారం తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామపంచాయతీ రికార్డులను గౌరవ డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ టి.రాంబాబు గారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటి పన్ను వసూలు, గ్రామసభ, నగదు పుస్తకాలు తనిఖీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీ మరియు సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రంను తనిఖీ చేశారు. ఆర్థిక సంవత్సరం పూర్తి అయినందున అన్ని రికార్డులను పూర్తి స్థాయిలో అప్డేట్ చేయాలని, నర్సరీ నందు ప్రజలకు అవసరమైన మొక్కలు పెంపకం చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మాధవి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాంత్ మృతి పట్ల త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ సంతాపం

ఖమ్మం (సూర్య బ్యూరో):




సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతి పట్ల త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ, అధ్యక్షులు సన్నె ఉదయ్ ప్రతాప్,కాళ్ళ పాపారావు సంతాపం తెలిపారు.త్రీ టౌన్ లో ప్రతీ సమస్య ల పరిష్కారం కోసం పనిచేసే వారని తెలిపారు.రైల్వే గేటు కోసం జరిగిన కార్యక్రమాల్లో తాను పాల్గొనటమే కాకుండా పార్టీ సహాయ,సహకారాలు అందేలా చేశారన్నారు.అటువంటి ఆయన మదురైలో పార్టీ మహాసభ ల లో గుండెపోటు తో మరణించడం త్రీ టౌన్ ప్రాంత వాసులకు తీరని లోటని పేర్కొన్నారు.

# దళిత రైతుల భూములు విషయమై కలెక్టర్‌ను కలిచిన

## -రైతు బాధితులు ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి జిల్లా నాయకులు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్





మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో దళితుల భూములను స్వాధీన పరుచుకుని అక్రమ గ్రానైట్ వ్యాపారం చేస్తున్న గ్రానైట్ వ్యాపారుల నుండి మా భూములకు రక్షణ కల్పించాలని కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు భూ బాధితులతో పాటు ఎంఆర్పిఎస్,ఎం ఎస్ పి జిల్లా నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు,తూరిగంటి అంజయ్య,పగిడికత్తుల ఈదయ్య వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ...విషయాన్ని పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా నాయకులు తోళ్ల.వెంకన్న,వడ్లమూడి వెంకటేశ్వర్లు,తోళ్ల సురేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాదాసి.వెంకన్న,భూ బాధితులు సూరేపల్లి శ్రీను, నందిగామ విద్యాసాగర్,పాపిపాక వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వడ్డెరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

## -ఎస్టీ జాబితాలో చేర్చాలి

## -పండితాపురం వడ్డెర సంఘం విజ్ఞప్తి



**కామేపల్లి,సూర్య మేజర్ న్యూస్**

రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనకబడిన వడ్డెర కులస్తులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఎస్టీ జాబితాలో చేర్చాలని పండితాపురం వడ్డెర సంఘం విజ్ఞప్తి చేసింది. సోమవారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన వడ్డెర సంఘం శాఖ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ అనాది నుండి వడ్డెర కులస్తులు అన్ని రంగాల్లో వెనకబడ్డారని విద్య, వైద్యం లాంటి పథకాలకు దూరంగా ఉంటున్నారని సంచార జీవితం గడుపుతున్నారని రెక్క ఆడితేనే డొక్కా నింపుకొనే దుర్భర జీవితంలో వడ్డెర్లు మగ్గిపోతున్నారని ఆ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ వడ్డెరలు పనుల కోసం దూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ప్రాజెక్టులు, బావులు, ఇతర మట్టి పనులు చేయడానికి యంత్రాలు వచ్చాయని చేతినిండా పని దొరక్కుండా పోతుందని పూట గడిచే పరిస్థితి లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వడ్డెరలను పాలక ప్రభుత్వాలు గుర్తించి తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అనంతరం జనరల్ బాడీ సమావేశం నూతన కమిటీని ఎన్నుకుంది. పండితాపురం గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులుగా తమ్మిశెట్టి రాములు, అధ్యక్షులుగా దేరంగుల తిరపయ్య, ఉపాధ్యక్షులుగా తురక బిక్షం, ప్రధాన కార్యదర్శిగా బత్తుల ఉపేందర్ , సహాయ కార్యదర్శులు గా చల్లా మల్లయ్య , మంజుల వెంకన్న, కోశాధికారిగా రాయల నాగ శంకర్, ప్రచార కార్యదర్శిగా చల్లా వీరబాబు, యువజన కార్యదర్శిగా వల్లెపు ఉమా రాజు లను ఎన్నుకున్నారు.

# గడ్డి కట్టే మిషన్‌లో పని చేస్తుండగా తీవ్ర గాయాలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం కు చెందిన వీరన్న పొలం లో గడ్డి కట్టే మిషన్ లో పని చేస్తుండగా ప్రమాదవుశాత్తు చెయ్యి మిషన్ లో పడి తీవ్ర గాయాలు. అతని పరిస్థితి విషమం గా ఉంది.

# అంగన్వాడి సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పోషక విలువలను ఆదిలోనే అందించి పుట్టే బిడ్డకు మంచి పోషకాలతో, కూడిన ఆహారం పెడితే బలమైన ఆరోగ్యంగా ఉంటారని ముచ్చర్ల సర్కిల్ సూపర్వైజర్ జి కృష్ణకుమారి అన్నారు. కొమ్మినేపల్లి 1.అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమంలో భాగం గాతెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోషక ఆహారాలలో భాగంగా మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఆదిలోనే గర్భిణీలు సేకరించి నచో మంచి ఆరోగ్యాన్ని పొందుతారు పుట్టే బిడ్డ బలంగాను దృఢంగాను ఉంటుందని తల్లిపాలు ఎంతో బలమైనవి అని పోషక విలువలు ఆహార పదార్థాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు. అరుణ. మేకల రామలక్ష్మి . వడ్డీ లక్ష్మి, ఏఎన్ఎంలు బి అంజమ్మ. నవత.ఆశా లు, నిర్మల. కమల.గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం పశువుల సంతలో సౌకర్యాలు కల్పించాలని వినతి!

## - ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించినపండితాపురం గ్రామప్రజలు!



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్దదైన సంతగా పేరుపొందిన కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ఈ సంవత్సరం రెండు కోట్ల 42 లక్షల 30 వేల రూపాయలకు వేలం నిర్వహించబడింది. ఇంత పెద్ద ఎత్తున సంతకు నిధులు తద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం ఉన్నప్పటికీ సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. ఈ విషయంపై పండితాపురం గ్రామస్తులు సోమవారం నాడు కామేపల్లి ఎంపీడీవో కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సంతకు మంగళవారం రాత్రి పూట పశువులను రైతులు బేరగాళ్లు తీసుకొని రావడం వల్ల విద్యుత్ సౌకర్యం సరిగా లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని, నీరు సౌకర్యం సరిగా లేకపోవడం వలన, ఎప్పుడో ఉన్న పాత నల్లాల నుండి నీరు రాకపోవడం, ఎప్పుడో వేసిన బోరు తప్ప మళ్ళీ కొత్తగా పెరుగుతున్న జనాభాకు నీటి సౌకర్యం అందకపోవడం వలన పశువులు జీవాలు ప్రజలు అవస్థలు పడుతున్నారు. వేసవికాలంలో ఇంకా చాలా దారుణమైన పరిస్థితి ఉందని వివరించినట్లు తెలిపారు ఇంకా రెండు బోర్లు వేసి నల్లాలు, హౌస్ లు కట్టించాలని, అంతేకాకుండా సంతలో తరచుగా జేబు దొంగతనాలు, మరియు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలించడం జరుగుతూ ఉంది. రోడ్లపై దుకాణాలు పెట్టడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగి ప్రమాదాలు జరుగుచున్నవని, పోలీస్ వారి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఇచ్చిన వినతి పత్రంపై ఎంపీడీవో స్పందించి సత్వరమే పశువుల సంతలోని సౌకర్యాలను మెరుగు పరచగలమని, సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపినట్లుగా గ్రామస్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య గుగులోత్ రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే వారిని నిర్బంధించి ప్రజా ఉద్యమాలను ఆపలేరు

## -తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్ర

## -చలో హైదరాబాద్ గిరిజన సంక్షేమ భవన్ ముట్టడి దృష్ట్యా ముందస్తుగా భూక్యా వీరభద్రంను గృహ నిర్బంధం చేసి అరెస్ట్ చేసిన వైరా పోలీసులు

## -అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఐ(ఎం) నేతలు



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

ప్రజల పక్షాన పోరాడే వారిని నిర్బంధించి ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. గిరిజన ట్రైకర్ రుణాలు వెంటనే విడుదల చేయాలని గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో గిరిజన సంక్షేమ భవన్, హైదరాబాద్ ముట్టడి పిలుపులో మేరకు ముందస్తుగా వైరా పోలీసులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం తెల్లవారుజాము నుంచి గృహ నిర్బంధం చేసి అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజనులకు గత మూడు సంవత్సరాల క్రితం 30 వేలమంది గిరిజనులకు మంజూరైన 219 కోట్ల రూపాయల ట్రైకార్ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి గిరిజన నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టడాన్ని నిరసిస్తూ చలో హైదరాబాద్ వెళ్లే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అక్రమంగా గృహనిర్బంధం చేసి అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన పోరాడే వాళ్లను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకోవడం, పోలీసుల ద్వారా నిర్బంధం ప్రయోగించడం ఏమాత్రం మంచిది కాదని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలతో పాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం కాపాడుతామని చెప్పి ఇచ్చిన మాటను నిర్బంధాల ద్వారా తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ప్రజా ఉద్యమాలు, పోరాటాలను, అరెస్టులు, నిర్బంధాలతో అడ్డుకోలేరని, ప్రభుత్వంలో మార్పు రాకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. భూక్యా వీరభద్రంను అక్రమ అరెస్టు, గృహనిర్బంధం చేయటాన్ని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా టౌన్, రూరల్

కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. పోలీస్ స్టేషన్ ఉన్న భూక్యా వీరభద్రంను సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు, అమరనేని కృష్ణ సందర్శించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన నిర్వహించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

# జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం

## -: స్వేరో ఖమ్మం జిల్లా కోశాధికారి వివి రమణ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముందుకు సాగుతున్నారని స్వేరో ఖమ్మం జిల్లా కోశాధికారి వివి రమణ ఖమ్మం జిల్లా సంయుక్త కార్యదర్శి అలపొంగు వెంకన్న స్వేరో ఖమ్మం సహాయ కార్యదర్శి చీమ భూపాలం, ప్రముఖ కళాకారుడు కొమ్ము రమేష్ పేర్కొన్నారు. సోమవారం తిరుమలయా మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో భీమ్ దీక్ష ముగింపు సభ గోడ ప్రతిని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అక్షరం , ఆర్థికం , పెత్తనం జాతులపై భయనిర్మూలన జరిగితేనే ఆత్మగౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. మార్చి 15న నేలకొండపల్లిలో ప్రారంభమైన భీమ్ దీక్ష ఏప్రిల్ 13న తలకొండపల్లిలో ముగుస్తుందని వివరించారు.భీమ్ దీక్ష ముగింపు సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని, మహనీయుల కలలుగన్న ఆశయాలను సాధించుకునేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అక్షరం ,ఆర్థికం ,ఆరోగ్యమే లక్ష్యంగా స్వేరో నెట్‌వర్క్ ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో స్వేరో ఖమ్మం జిల్లా కోశాధికారి వివి రమణ, ఖమ్మం జిల్లా సంయుక్త కార్యదర్శి అలపొంగు వెంకన్న, ప్రముఖ కళాకారుడు కొమ్ము రమేష్,స్వేరో ఖమ్మం సహాయ కార్యదర్శి చీమ భూపాలం నాయకులు ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీను ఉప్పలయ్య నాగేంద్ర స్వేరో తదితరులు పాల్గొనడం జరిగింది.